


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 15-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 134 పేజీలు : 8 వెల : 1 రూపాయి

భోగాపురం విమానాశ్రయం ద్వారా ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధి

# ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తా

- ప్రజల కోసం పనిచేస్తున్నా..
- పెంచిన ఆదాయం పంచుతున్నా..
- తెలంగాణ కంటే ఏపీలోనే ఎక్కువ అభివృద్ధి
- విజయనగరం మెడికల్ కాలేజీ మరియు
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
- సీఎం నారా చంద్రబాబు నాయుడు



విజయనగరం: జిల్లాలోని భోగాపురం విమానాశ్రయం ద్వారా ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధి జరుగుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు అనుకూలంగా ఈ విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలోని దిబ్బపాలెం వద్ద అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. మూడు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశమేనని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి భోగాపురం వరకు బీచ్ తరువాయి 2లో..

# వైకాపాలో చేరిన అవంతి

## టీడీపీకి గుడ్‌బై

## ఆ ఎమ్మెల్యే అవినీతి వల్లే విభేదాలు

## బాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

## అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్



హైదరాబాద్ : అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కండువా కప్పి ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో అవంతి శ్రీనివాస రావు విలేరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ పదవికి, టీడీపీకి రాజీనామా చేసిన తర్వాతే వైఎస్ జగన్‌ను కలిసినట్లు వెల్లడించారు. రాష్ట్రం కోసం పనిచేసే తపన వ్యక్తి వైఎస్ జగన్ మాత్రమే అని భావించినందు వల్లే పార్టీలో చేరానని పేర్కొన్నారు. పూటకో మాట మార్చే చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన ఉందని మండిపడ్డారు.

**అవినీతి వల్లే కేంద్రంతో విభేదాలు..**

సీఎం చంద్రబాబు నాయుడు వీలున్నప్పుడల్లా పద్ధతి మార్చుకుంటూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తారని అవంతి శ్రీనివాస్ విమర్శించారు. ఒక టీడీపీ ఎమ్మెల్యే అవినీతి గురించి సాక్షాత్తూ ప్రధాని ఆఫీసుకు ఫిర్యాదు వెళ్లింది. ఇక అప్పటి నుంచి ప్రధాని మోదీతో చంద్రబాబుకు విభేదాలు వచ్చాయి. రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు ఏనాడు ఎవరితోనూ విభేదాలు పెట్టుకోరు. రాష్ట్రంలోని అవినీతి, బంధుప్రీతి కారణంగానే కేంద్రం మన కోరికలు మన్నించలేదు. తరువాయి 2లో..



# నవ్యాంధ్ర రాజధానిలో ముందడుగు

నవ్యాంధ్ర రాజధానిలో మరో ముందడుగు పడింది. విజయ నగరం జిల్లా భోగాపురం దగ్గర గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన జరిగింది. దిబ్బవలస సమీపంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.

అలాగే పతంజలి ఫుడ్ హెర్బల్ కేంద్రం.. చందన ఫుడ్ యూనిట్.. ఆరోగ్య మిల్లెట్ యూనిట్.. విజయనగరం మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, గురజాడ వర్సిటీకి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటూ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆరుగురు ఐపీఎస్‌ల బదిలీ

అమరావతి : రాష్ట్రంలో వేర్వేరు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం గురువారం బదిలీ చేసింది. కడప, ప్రకాశం జిల్లాల ఎస్పీలకు స్థానం చలనం కల్పిస్తూ వారి స్థానాల్లో రాముల్ దేశ్ శర్మ, కోయ ప్రవీణ్‌లను నియమించింది. గ్రేహౌండ్ గ్రూప్ కమాండర్‌గా అభిషేక్ మహంతి, విజయవాడ సిటీ జాయింట్ కమిషనర్‌గా నవదీప్‌సింగ్, పర్సనల్ ఐజీగా వినీత్ బ్రిజ్ లాల్, విశాఖ గ్రేహౌండ్ గ్రూప్ కమాండర్‌గా సత్య ఏసుబాబును నియమిస్తూ ఉత్తర్వులు

# టీడీపీ నేతల దౌర్జన్యం

- కోటబొమ్మాళి వైఎస్సార్ సీపీ కార్యాలయంపై దాడి
- విచక్షణారహితంగా కర్రలు, ఐరన్ రాడ్లతో గాయపరిచారు
- క్షతగాత్రులకు టెక్కలి ఆసుపత్రిలో చికిత్స



శ్రీకాకుళం : జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ వర్గం రెచ్చిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై టీడీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఆరుగురు కార్యకర్తలు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి తరువాయి 2లో..

## టీడీపీ నేతలు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారు



శ్రీకాకుళం : ప్రజలను రక్షించాల్సిన పోలీసులు.. టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను టార్గెట్ చేస్తూ టీడీపీ నేతలు చేస్తున్న దాడులపై ఫిర్యాదు చేసినా.. పోలీసులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అసలు జిల్లాలో పోలీసు డిపార్ట్‌మెంట్ ఉందా అని ప్రశ్నించారు. టీపీపీ నాయకుల తొత్తులుగా పోలీసులు మారారని విమర్శించారు. పోలీసులు ఖాకీ చొక్కాలు తీసేసి.. పచ్చ చొక్కాలు వేసుకోవాలన్నారు. టీడీపీ నేతలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కోటబొమ్మాళి మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంపై టీడీపీ నేతలు దాడులు చేయడం దారుణమన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలతోనే కోటబొమ్మాళిలో తమ కార్యకర్తలపై తరువాయి 2లో..




# మా అందరి లక్ష్యం ఒక్కటే

**కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ**

దిల్లీ: ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ నివాసంలో విపక్ష నేతల భేటీ ముగిసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా చేపట్టే ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలపై నేతలు చర్చించారు. రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలని, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. సమావేశం ముగిసిన తర్వాత రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి.



# ప్రభుత్వం మెడలు వంచి తీరుతాం

## జనసేన సీతారాం హెచ్చరిక



అనకాపల్లి .. టి. వెంకుపాలెం రైతులకు న్యాయం జరిపించే విషయంలో ప్రభుత్వం మెడలు వంచే వరకూ పోరాటం ఆగదని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం హెచ్చరించారు. ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 65 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పరిహారం ఇవ్వకుండా భూములు సేకరించడానికి ప్రయత్నిస్తున్న అధికారులకు భంగపాటు తప్పదని రుజువయ్యేది రోజు దగ్గరలోనే ఉందన్నారు. పరిహారం చెల్లించాకే భూములు ఇచ్చే ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నినా తమ పోరాటం ఆగదన్నారు. రైతులకు చెల్లించడం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తరుణంలో అనకాపల్లి ఆర్డీవో వెంటనే అర్హులైన వారందరికీ పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, కాంద్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్,పాము పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు, భరణికాన ముత్యాలు పాల్గొన్నారు.

## న్యాయవాధ గుమస్తాల సమస్యలు పరిష్కరించాలి



అనకాపల్లి : కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదుల వద్ద గుమ్మస్తాలుగా ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలని, సంఘం నాయకులు మళ్ల నూకరాజు డిమాండ్ చేసారు. కోర్టు వద్ద గుమస్తాలు నిరసన దీక్షను గురువారం చేపట్టారు. ఈసంధర్భంగా జిల్లా యూనిట్ ఆర్గనైజర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాది గుమ్మస్తాల ఫెడరేషన్ ప్రతినిధి మళ్ల నూకరాజు మాట్లాడుతూ న్యాయ వాదుల గుమస్తాల డెత్ బెన్‌ఫిట్స్ పెంపు విషయమై మ్యాచింగ్ గ్రాంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. హెల్త్ కార్డుల విషయమై అనేక సార్లు బార్ కౌన్సిల్‌కు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోకపోవడం అన్యాయ మన్నారు.

అనేక సమస్యలతో గుమస్తాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈసమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాదుల గుమస్తాల ఫెడరేషన్ పిలుపుమేరకు 14, 15, తేదీలలో అనకాపల్లి కోర్టు సముదాయంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈసందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుమస్తాలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆడారి కిషోర్ కు ఎపిటిఎఫ్ (1938 ) మద్దతు



విశాఖపట్నం : త్వరలో జరుగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోటీలో ముందంజలో నడుస్తున్న ఆడారి కిషోర్ కుమార్ కు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మద్దతు ప్రకటించింది. గురువారం నగరం లోని ఓ హోటల్ లో జరిగిన సమావేశంలో ఎపిటిఎఫ్ (1938 ) అధ్యక్షులు కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే మార్గదర్శకంగా నిలిచినా మార్పు బాలకృష్ణ వారసునిగా ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి విద్యార్థి దశ నుంచి పోరాట పటిమను చూపిస్తున్న యువకులు, ఆంధ్ర ప్రదేశ్ యువజన జేఏసీ కన్వీనర్ ఆడారి కిషోర్ కుమార్ కు ఎమ్మెల్సీ పోటీల్లో మద్దతు గా నిలిచి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిపూర్ణ అవగాహనా కల్గి యుండి, ప్రతి ఉద్యమం లోనూ తన సమకారం అందించడం ద్వారా టీచర్లకు ఈయన ప్రాతినిధ్యం వహించడం ఒక భాద్యతగా గుర్తించామని తెలియచేసారు. గత 12 ఏళ్లుగా ఉన్న ఎమ్మెల్సీ లు సమస్యల పరిష్కారం లో ఘోరంగా విఫలం చెందారని,వాటి పరిష్కారం ఆడారి వల్లనే జరుగుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి జి. హృదయ రాజు మాట్లాడుతూ సిపిఎస్ జాతా లో కూడా ఆడారి కిషోర్ కుమార్ పాల్గొనే, ధర్నాలు, నిరసనలు చేసిన సందర్భాల్లో ప్రత్యక్షంగా పాల్గొని, విజయవాడ లో పాల్గొని, రాష్ట్ర ప్రత్యేక హోదా, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ సాధనకై న్యూఢిల్లీ లో సైతం ప్రత్యక్ష ఉద్యమం లో పాల్గొన్న యువకిశోరానికి తమ టీచర్స్ సంఘం అండగా నిలుస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్ సి అభ్యర్థి ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ కు ఆశాదీపాలైన విద్యార్థులను తయారు చేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిన భాద్యత తనపై ఉందని, దీన్ని భాద్యతగా స్వీకరించి, వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. తానూ అనకాపల్లి గ్రామం నుంచి విద్యార్థి నాయకునిగా ఉద్యమ జీవితాన్ని మొదలు పెట్టి అత్యున్నత విద్య సంస్థ హైదరాబద్ కేంద్రీయ విద్యాలయం లో విద్యార్థి సంఘం నాయకునిగా విజయం సాధించి, విద్యార్థి సమస్యలను పరిష్కారానికి కృషి చేశానన్నారు. ఉపాయధ్యాయుల సమస్యల పరిష్కారానికి చట్ట సభ వేదికగా తన వాణిని బలంగా వినిపిస్తానన్నారు. అందరూ తనపై ఉంచిన నమ్మకాన్నివాస్తవ రూపం కల్పిస్తానన్నారు.

ఈ సమావేశం లో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. సదాశివ రావు, ఉపాధ్యక్షులు ఆర్. కృష్ణ, శ్రీకాకుళం జిల్లా అకాధ్యక్షులు కె. పాపారావు, ప్రధాన కార్యదర్శి చలపతి రావు, విజయనగరం అధ్యక్షులు జి. ఈశ్వర రావు, ప్రధాన కార్యదర్శి జె.సి. రాజు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురం శాంతిభద్రతల బాధ్యతలు స్వీకరించిన : ఏస్ ఐ సురేష్ కుమార్



ములగాడ: మల్కాపురం పోలీస్ స్టేషన్ శాంతిభద్రతల విభాగానికి నూతన ఎస్ఐ గా సురేష్ కుమార్ లక్ష్మివారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం మా పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ శాంతి భద్రత లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అదేవిధంగా కుర్రకారు లు ఎటువంటి తగాదాలు పాల్పడితే శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పార్టీ అభివృద్ధికి అందరూ శ్రమించాలి



**మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ**

నాతవరం : పార్టీ అభివృద్ధికి అందరూ శ్రమించాలి నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ అన్నారు. గురువారం మర్రిపాలెం గ్రామంలో నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, చెర్లోపాలెం ఎంపిటిసి లెక్కల సుబ్బలక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిసిసి చైర్మన్‌గా ఎంవివి.ప్రసాద్ నియామకంపై కొయ్యూరులో సంబరాలు



**ఎంవివి.ప్రసాద్‌కు కేక్ తినిపిస్తున్న దృశ్యం**

కొయ్యూరు : జిసిసి చైర్మన్‌గా ఎంవివి.ప్రసాద్‌ను నియమించడంపై గురువారం కొయ్యూరులోని ప్రసాద్ స్వగృహంలో వద్ద సంబరాలు నిర్వహించారు. పలువురు కేక్‌ను కట్ చేసి ప్రసాద్‌కు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంవివి.ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాపై నమ్మకంతో జిసిసి చైర్మన్‌గా నియమించారన్నారు. గిరిజనుల అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటానని తెలిపారు. ప్రసాద్‌ను అభినందించిన వారిలో కొయ్యూరు ఎంపిపి సత్యనారాయణ, జెడ్పీటీసీ శ్రీరామ్మూర్తి, ఎంపిడిఒ ప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ఎన్‌ఎఫ్ఎస్‌జె మహిళా అధ్యక్షురాలుగా రౌతురాధా



ములగడ: జాతీయ ఫోరం సోషల్ జస్టిస్ ఎస్ సి మహిళా అధ్యక్షురాలుగా విశాఖ జిల్లా శ్రీహరిపురంనికి చెందిన రౌతురాధ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు గురుదేవ్ జీ నియామక పత్రాన్ని విడుదల చేశారు ఈ విషయంపై జాతీయ యూత్ అధ్యక్షులు రాజుగౌడ్ ఈ నియామక పత్రాన్ని ఆమెకు అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు మరియు లైంగిక వేధింపులకు చాలామంది మహిళలు గురవుతున్నారని వీరికి పూర్తి న్యాయం చేసేలా పోరాడుతామని అదేవిధంగా బాలికలపై అత్యాచారాలు విషయంపై పూర్తి న్యాయం జరిగే ల కృషి చేస్తామని నాపై ఉంచిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకులకు మరియు విశాఖ మీడియా కోఆర్డినేటర్ యు వెంకటేశ్వరరావు జాతీయ కార్యదర్శి జయశ్రీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ విశాఖ ఓబిసి యూత్ నాయకులు మణికంఠ కు కృతజ్ఞతలు తెలియజేశారు

# భీమిలి లో వైసీపీ నాయకుల సంబరాలు



భీమునిపట్నం : అనకాపల్లి తెలుగుదేశం ఎం.పి.అవంతీ. శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టికి ఎంపి పదవికి రాజీనామా చేసి వైకాపా లో చేరినందున వైకాపా నాయుకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పాతబస్ స్టాండ్, గంటస్తభం వద్ద అలాగే తగరపువలస జంక్షన్ లలో వై.కా.పా. నాయుకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. జై జగన్ అంటూ నినాదాలతో తిరిగారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయుకులు అదికారి ప్రతినిది ఎస్.కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నరసింగరావు,యువజన ప్రధాన కార్యదర్శి గుండాసు.మదునాయుడు, కదిరి.ఎల్లాజీ ,పి.ఎర్రయ్య రెడ్డి, చిల్ల.శ్రీనివాసరెడ్డి, బాకి.వెంకట రమణారెడ్డి, బోని.సంజీవ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ది చేస్తా

రోడ్డును అభివృద్ధి చేస్తామని సీఎం వివరించారు.

పెంచిన ఆదాయం పంచుతున్నా..

విజయనగరం జిల్లాలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేయకుండా కేంద్రం కాలయాపన చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని సీఎం చెప్పారు. కేంద్రం రైతులకు ఇచ్చే రూ.6వేల సాయంలో అనేక నిబంధనలు పెట్టారన్నారు. 'నేను ప్రజల కోసం పనిచేస్తున్నా.. దళారుల కోసం కాదు. పెంచిన ఆదాయాన్ని మహిళలు, రైతులకు పంచిపెడుతున్నా. మాది పేదల ప్రభుత్వం. పింఛన్‌ను రూ.200 నుంచి రూ.2వేలు చేసిన ఘనత మాదే. పసుపు-కుంకుమ పథకం కింద డ్వాక్రా మహిళలకు రూ.10వేలు అందిస్తున్నాం. త్వరలోనే డ్వాక్రా మహిళలకు స్మార్ట్‌ఫోన్లు అందిస్తాం. విజయనగరం జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల రానుంది. 172 ఎకరాల్లో పతంజలి పరిశ్రమను ఇదే జిల్లాలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 10,500 మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. సీఎం యువనేస్తం కింద మార్చి 1 నుంచి రూ.2వేల ఆర్థిక సాయం అందిస్తాం. గతంలో విజయనగరం, బొబ్బిలి సామ్రాజ్యాల్లో యుద్ధాలు జరిగేవి. ఆ రెండు సామ్రాజ్యాల వారసులను ఏకం చేసిన ఘనత తెదేపాదే.' అని చంద్రబాబు చెప్పారు.

తెలంగాణ కంటే ఏపీలోనే ఎక్కువ అభివృద్ధి

కేంద్రం సాయం చేయకపోయినా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందనే బాధ ప్రధాని మోదీకి ఉంది. తెలంగాణ కంటే ఏపీలోనే ఎక్కువ అభివృద్ధి జరిగింది. కష్టాల్లోనూ ఎలా ముందుకెళ్తున్నారనేదే కేసీఆర్ బాధ. ఇంటికి పెద్ద కొడుకుగా, రైతుకు నేస్తంగా ఉండాలనేది నా ప్రయత్నం. పులివెందులకు నీరిచ్చాం.. అదే జగన్‌కు బాధ. స్వార్థంతో పార్టీలు మారే నేతలకు భయపడేది లేదు. అలాంటి వాళ్లకు ప్రజలే బుద్ధి చెప్పాలి. స్వార్థపూరిత నాయకులను ఎన్నుకుంటే మనమే నష్టపోతాం. వచ్చే ఐదేళ్లలో ఎవరూ ఊహించని అభివృద్ధి చేస్తాం. లోకేశ్ తండ్రిగా నేను గర్వపడుతున్నా.. మరి మీరెవరో మోదీ చెప్పాలి. మోదీ, జగన్, కేసీఆర్ కలిసి కుట్రలు చేస్తున్నారు. అని సీఎం ఆరోపించారు.

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన.. ప్రత్యేకతలివే

భోగాపురం దగ్గర గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన. దేశంలోనే తొలి తీరప్రాంత విమానాశ్రయంగా భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు రూపుదిద్దుకోనుంది. ఇక్కడ ప్రపంచంలోనే పెద్ద విమానమైన ఎ.380 దిగేలా 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వే ఏర్పాటు చేయబోతున్నారు.

ఎయిర్‌పోర్టుతో పాటూ అభివృద్ధి పనులకు శ్రీకారం .. విజయనగరంలో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన .. గురజాడ యూనివర్సిటీకి శంకుస్థాపన

విమానాశ్రయాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు చంద్రబాబు. విజయవాడ, విశాఖ, తిరుపతితో పాటూ ఈ మధ్యే కర్నూలు జిల్లా ఓర్వకల్లులో కూడా ఎయిర్‌పోర్టు ప్రారంభించామని గుర్తు చేశారు. ఇప్పుడు భోగాపురం కూడా ఆ జాబితాలో చేరబోతోందన్నారు. రాబోయే రోజుల్లో కడప, రాజమండ్రి ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో విజయనగరం, భోగాపురం ఎయిర్‌పోర్టు కలిసిపోతాయని.. ఉత్తరాంధ్ర జిల్లాలకు అనుకూలంగా ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

విజయనగరం జిల్లాలో గురజాడ పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసుకోబోతున్నామని.. 129 ఎకరాల్లో వర్శిటీని నిర్మిస్తామన్నారు. అలాగే విజయనగరానికి మెడికల్ కాలేజీ మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు చంద్రబాబు. పతంజలి పరిశ్రమ 172 ఎకరాల్లో ఏర్పాటు కాబోతోందని.. ఈ పరిశ్రమ ద్వారా 10వేలమందికిపైగా రైతులకు లబ్ధి కలుగుతుందన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం స్థలాన్ని కూడా కేటాయించామని.. కాని కేంద్రం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు రూపుదిద్దుకోనుంది. ఇక్కడ ప్రపంచంలోనే పెద్ద విమానమైన ఎ.380 దిగేలా 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వే ఏర్పాటు చేయబోతున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు విమానాల పార్కింగ్‌కు తగిన సదుపాయాలు లేవు. వచ్చిన విమానం వచ్చినట్లే తిరిగి వెళ్తున్నాయి. నిర్వహణ పనులు, తనిఖీలు మరమ్మతులకు వర్క్‌షాపు అవసరం. అందుకే ప్రయాణికులతో పాటూ సరకు రవాణా, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా భోగాపురం విమానాశ్రయం కీలకం కానుంది. భోగాపురంలో ఎయిరో సిటీ, విలాసవంతమైన ఫైవ్ స్టార్ హోటళ్లు, విమానాల పార్కింగ్‌తో పాటూ అన్ని హంగులు అందుబాటులోకి రానున్నాయి.

## వైకాపాలో చేరిన అవంతి

హోదా కోసం పార్లమెంట్ సమావేశాలు ముగిసినా హోదాపై ఏమీ సాధించలేకపోయాం. మేం కూడా ఆనాడు వైఎస్సార్ సీపీ ఎంపీలతో రాజీనామమా చేస్తే ప్రయోజనం ఉండేది. మనం కూడా రాజీనామా చేద్దామని చెప్తే చంద్రబాబు అస్సలు వినలేదు. కులాల మధ్య చిచ్చు పెట్టింది చంద్రబాబే. వైఎస్ జగన్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది అని అవంతి వ్యాఖ్యానించారు. ఇక పార్టీలు మారిన వ్యక్తుల గురించి చంద్రబాబు మాట్లాడాన్ని ఉద్దేశించి... 23 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి నలుగురికి మంత్రి పదవులు కట్టబెట్టిన చంద్రబాబు.. పార్టీలు మారడం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. ఐదేళ్లలో ఏనాడు చంద్రబాబును నా సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకోలేదు. ఆయనకు నచ్చినట్లు చేస్తేనే మంచివాళ్లు అంటారు. లేదంటే తనను ప్రశ్నించిన వాళ్లందరినీ అవినీతి పరులుగా ముద్ర వేస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన అవంతి శ్రీనివాస్..

ఆంధ్రప్రదేశ్‌లో అధికార తెలుగుదేశం పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖపట్నంలో బలమైన నేతగా గుర్తింపు పొందిన అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతకొంతకాలంగా చంద్రబాబు పరిపాలన, టీడీపీ తీరుతో అసంతృప్తితో ఉన్న అవంతి శ్రీనివాస్ గురువారం లోటస్‌పాండ్‌లోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లి.. ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం వైఎస్ జగన్ సమక్షంలో లాంఛనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ఆమంచి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల దౌర్జన్యం

తరలించారు. వివరాల్లోకి వెళితే... కోటబొమ్మాళి మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంపై గురువారం ఉదయం టీడీపీ నేత బోయిన రమేష్ ఆధ్వర్యంలో దాడి చేశారు. ముందుగా పార్టీ కార్యాలయంలోకి దూసుకు వెళ్లి... ఫర్నిచర్‌తో పాటు కొన్ని ఫైల్స్ ధ్వంసం చేశారు. ఇదేమని ప్రశ్నించినందుకు వైఎస్సార్ కార్యకర్తలపై కర్రలు, ఐరన్ రాడ్లుతో దాడి చేశారు. దొరికిన వారిని దొరికినట్లు విచక్షణారహితంగా రక్తం వచ్చేలా కొట్టారు. ఈ దాడిలో సుమారు 120మంది పాల్గొన్నట్లు అక్కడే ఉన్న ప్రత్యక్ష సాక్షి శ్యామలరావు తెలియజేశారు.

కాగా దాడి జరిగిన ప్రాంతానికి ...కేవలం అయిదు వందల మీటర్ల దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉంది. అయితే ఇప్పటివరకూ ఈ సంఘటనపై పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదు. అంతేకాకుండా దాడి చేసుకునేందుకే మీరంతా ఇక్కడ ఉన్నారా అంటూ సీఐ ఎదురు ప్రశ్నలు వేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఆరోపించారు. అంతేకాకుండా మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలతోనే టీడీపీ నేతలు దాడి చేశారని అన్నారు.

### టీడీపీ నేతలు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారు



**కోటబొమ్మాళి మండలం వైస్సార్ సి పి పార్టీ కార్యాలయంపై దాడి జరిగిన సంఘటనలో గాయపడిన బాధితులకు టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నా కేంద్ర మాజీ మంత్రి డా,,కిల్లి.కృపారాణి, డా,, కిల్లి.రామ్మోహనరావు మరియు పలువురు నేతలు.**

దాడి జరిగిందని ఆరోపించారు. మంచి పాలన చేయమని ఎన్నుకుంటే.. టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ నేతలకు అహం పెరిగింది. ప్రజలను ఫోన్లో బెదిరిస్తున్నారు. అధికారులను పిలిపించుకొని వార్నింగ్ ఇస్తున్నారు. దందాలు, మైన్స్, వైన్స్, సెటిల్‌మెంట్లు చేస్తూ రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. అమాయకులైన మా పార్టీ కుర్రాళ్లపై ఇనుప రాడ్లతో దాడులు చేస్తారా? కోటబొమ్మాళిలో మా పార్టీ కార్యాలయాన్ని తొలగించడానికి అచ్చెన్నాయుడు ఎవరు? రాష్ట్రంలో ప్రతిపక్షం ఉండకూడదా? పెన్షన్లు ఇచ్చాం, లోన్లు ఇచ్చామని బెదిరిస్తూ ఓట్లు వేయించుకోవాలని చూస్తారా? ప్రజల గమనిస్తున్నారు. ఇప్పటికైనా టీడీపీ నేతల అరాచకాలు ఆపాలి లేకపోతే ప్రజలే తిరగబడతారు అని తమ్మినేని అన్నారు. టీడీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని అందుకే ప్రజలపై బెదిరింపులను దిగుతున్నారని విమర్శించారు. సర్వేల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు.

## ఆరుగురు ఐపీఎస్‌ల బదిలీ

జారీ చేసింది. కాగా ఎన్నికల ముందు జిల్లా ఎస్పీలను ప్రభుత్వం వరుసగా మారుస్తూ వస్తుంది. మూడు నెలల్లోనే కడప ఎస్పీని బదిలీ చేయడం గమనార్హం.

## కొత్త తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



అరకులోయః స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి విజయనగరం జిల్లా నుండి బదిలీ అయిన డి.వి రమణ గురువారం కొత్తగా బాధ్యతలు చేపట్టారు. ఇన్నాళ్ళు శాశ్వత తహసీల్దార్ లేక పోవడంతో స్తానిక గిరిజనులకు సకాలంలో పనులు జరిగేవి కాదు. తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగి తిరిగి ఇంటికే పరిమితం అయ్యారు. అయితే ఇప్పుడు కొత్త తహసీల్దార్ బాధ్యతలు చేపట్టడంతో సకాలంలో పనులు జరుగుతాయి అని పలువురు స్తానికులు గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్నా భోజనం గుడ్డు లేదు

యలమంచిలి రూరల్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్నా భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది. మండలంలో పలు పాఠశాలలకు వారం రోజులుగా కాంట్రాక్టర్ గుడ్లు సరఫరా చేయడం లేదు. దీంతో గుడ్డు లేకుండానే విద్యార్థులు భోజనాలు పెడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి, గొల్లలపాలెం పాఠశాలలకు 5, 7 రోజులుగా గుడ్లు సరఫరా కావడం లేదని విద్యార్థులు చెప్పారు. డిప్యూటి డిఈఒ కార్యాలయం ఉన్న యలమంచిలిలోనే గుడ్లు లేని భోజనాలుపెడుతుంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే గుడ్లు సరపరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ విషయాన్ని ఎంఇఒ మూర్తిని వివరణ కోరగా నాలుగైదు రోజులుగా గుడ్లు సరఫరా కాలేదని, కాంట్రాక్టర్‌గా ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ చేసి ఉదన్నారు. పాత కాంట్రాక్టర్ గడువు ఈ నెల 15తో పూర్తవుతుందని, 16 నుంచి కొత్త కాంట్రాక్టర్ సరపరా చేస్తారన్నారు.

### *19న గొంపలో మండల స్థాయి క్రికెట్ పోటీలు*

రావికమతం : మండలంలోని గొంప గ్రామంలో ఈ నెల 19వ తేదీన మరిడిమాంబ ఉత్సవం సందర్భంగా మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యుడు కె.శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 16వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# దుర్వాసన లేని చెత్త రవాణాకు మోడర్న్ క్లోజ్డ్

**కంపేక్షన్ సిస్టం - విశాఖ దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్**

**- రూ.9.58 కోట్లతో కొత్తరోడ్డు ట్రాన్స్‌ఫర్ స్టేషన్ అభివృద్ధి**

**- బహిరంగంగా చెత్త తరలింపు లేకుండా క్లోజ్డ్ కంపేక్షన్ సిస్టం**

**- రోడ్లపై చెత్త, కుళ్ళు నీరు పడకుండా నూతన విధానం - చెత్త నుండి వచ్చే దుర్వాసనకు స్వస్తి**

**- దోమల వ్యాప్తి, ఇతర వ్యాధులు వ్యాప్తిని అరికట్టడం**

**- గార్బేజీ కంపేక్షన్ విధానం వలన చెత్త నిల్వ లేకుండా ఉండి ప్రజలకు ఇబ్బంది ఉండదు**

**- చెత్త బదిలీ కేంద్రం అభివృద్ధి ద్వారా స్వచ్ఛతకు మార్గం**






విశాఖపట్నం : టౌన్ కొత్తరోడ్డు స్యూయేజ్ ఫారంలో దుర్వాసన లేని చెత్తరవాణాకు మోడర్న్ క్లోజ్డ్ కంపేక్షన్ విధానం దోహదపడుతుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. రూ.9.58 కోట్లతో స్వచ్ఛాంధ కార్పొరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మోడర్న్ క్లోజ్డ్ కంపేక్షన్ సిస్టంనకు గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న దుర్వాసన, దోమలవ్యాప్తి, వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి ఆధునిక చెత్త బదిలీ కేంద్రం దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బహిరంగంగా చెత్త తరలింపు లేకుండా క్లోజ్డ్ కంపేక్షన్ సిస్టం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. రోడ్లపై చెత్త, మురుగు, కుళ్లు నీరు పడకుండా నూతన విధానం ఉపకరిస్తుందని వెల్లడించారు. చెత్త వలన వచ్చే దుర్వాసనకు స్వస్తి చెప్పినట్లు అవుతుందని పేర్కొన్నారు. దోమల వ్యాప్తి, ఇతర వ్యాధులు వ్యాపించకుండా అరికట్టవచ్చునని తెలిపారు. గార్భేజి కంపేక్షన్ విధానం వలన చెత్త నిల్వ లేకుండా ఉండి ప్రజలకు ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు.

కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.ఎస్.మూర్తి అధ్యక్షత వహిస్తూ ఈ విధానం వలన ఈ ప్రాంత ప్రజలు దుర్వాసన, చెత్త నిల్వ లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. రోజుకు 300 టి.పి.డి (టన్స్ పెర్ డే) చొప్పున రెండు యూనిట్లు హోపర్ సిస్టం, 12 ఎం.ఎస్. సిలిండర్ కంటెయినర్స్, 2 సెట్ల కంటెయినర్ ఛేంజ్ ఓవర్ సిస్టం, హుక్ లోడర్ వాహనాలు బహిరంగ చెత్తను నిరోధించడానికి దుర్వాసన లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఎ.ఎం.ఓ.హెచ్. డా॥ సుధాకర్, మెకానికల్ ఇ.ఇ. రాయల్‌బాబు, 26వ వార్డు బొచ్చా రామిరెడ్డి, స్థానిక జన్మభూమి కమిటీ సభ్యులు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రానైట్ తవ్వకాలు రద్దు చేయాలి

## సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

విశాఖపట్నంః రావికమతం మండలంలోని కళ్యాణపులోవ గతంలో ఎన్నడూ లేని విధంగా రిజర్వాయర్ ఎండిపోయింది. ఈ ప్రాజెక్టు 1975-76లో పూర్తయినప్పటి నుండి నేటి వరకు ఎన్నడూ ఇలా జరగలేదు. రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో అక్రమంగా గ్రానైట్ క్వారీల తవ్వకాల వల్లే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం వాపోయారు. తక్షణమే కళ్యాణపులోప రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో నిర్వహిస్తున్న గ్రానైట్ తవ్వకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

రైతులకు ఎంతో మేలు కలుగుతుందని కోట్ల రూపాయలు ఖర్చు చేసి కళ్యాణపులోవ జలాశయాన్ని నిర్మించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల 9 (జెడ్.కొత్తపట్నం, గొంపవానిపాలెం, బెన్నవరం, దొండపూడి, కొత్తకోట, మత్స్యవానిపాలెం, గన్నంపేట, చిత్తంపేట, కన్నంపేట) గ్రామాలకు చెందిన 4784 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అప్పటి వరకు వేరే పంటలు పండించిన రైతులు ఈ ప్రాజెక్టు నిర్మాణం తరువాత వరి పండించడం ప్రారంభించారు. దీనివల్ల ప్రజల ఆహార అవసరాలు తీరడంతో పాటు రైతులకు కూడా మేలు జరిగింది. ప్రాజెక్టు పరివాహక ప్రాంతమైన ఎగువ భాగంలో కొండలు, అడవుల్లో కురిసిన వర్షపు నీరు కొండగెడ్డలు, వాగులు, వూటగెడ్డల ద్వారా వరహానధి ద్వారా రిజర్వాయర్‌లోకి నీరు వచ్చేది. కాని 2014 నుండి రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో గ్రానైట్ తవ్వకాలకు లీజుకు ఇవ్వడంతో పట్టిమంచాల గెడ్డ, బీరడుచెలు గెడ్డ, వూటగెడ్డలన్నీ ధ్వంసం చేయడంతో కళ్యాణలోవ రిజర్వాయర్‌కు నీరులేక ఎండిపోవడంతో నేడు వేసిన పంటలు పండక రైతులు, కౌలురైతులు పెట్టిన పెట్టుబడి పోయి తీవ్రంగా నష్టపోయారు. ప్రజలు వలసబాట పడుతున్నారు. గ్రానైట్ క్వారీలపై పర్యవేక్షణ లేపోవడంతో గ్రానైట్ కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్నారు. క్వారీ భారీ లారీలు వల్ల రోడ్లు పాడైపోతున్నాయని ప్రజలు అడుగుతుంటే వాళ్ళపై బెదిరింపులకు దిగుతున్న ఘటనలు కూడా అనేకం వున్నాయి. ఈ గ్రానైట్ క్వారీ తవ్వకాలను రద్దు చేయాలి. క్వారీరోడ్లు వల్ల ఏర్పడ్డ గెడ్డల పూడికలను, మట్టి దిబ్బలను తక్షణం తీయడం, రిజర్వాయర్‌ను ఆధునీకరణ, రిజర్వాయర్‌కు అనుసందానంగా వున్న కాల్వలకు మరమ్మత్తులు చేయాలి.

## రెండు పంచాయతీ భవనాలు మంజూరు

రోలుగుంట : మండలంలోని నిండుగొండ, బుచ్చెంపేట గ్రామాలకు పంచాయతీ భవనాలు మంజూరయ్యాయని ఈవోపిఆర్‌డి మల్లిఖార్జునరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఇప్పటికే 19 పంచాయతీలకు నూతన భవనాలు మంజూరయ్యాయని, తాజాగా ఒక్కో భవనానికి రూ.17లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

# పోలీసు సహాయం కొరకు డయల్ 100

విశాఖ సిటీ : గతంలో, ప్రతి డయల్ 100 కాల్ మొదట హైదరాబాద్ డి.జి. డయల్ 100 ఎక్స్చేంజ్‌కు చేరుకుని, అక్కడి నుంచి విశాఖపట్నం కంట్రోల్ రూమ్ కి పంపగా, కంట్రోల్ రూమ్ సిబ్బంది ఆయా పోలీసు స్టేషన్లకు ఫోన్ ద్వారా గాని, ఎంఖీ సెట్ ద్వారా గాని డయల్ 100 కాల్ గురించి సమాచారం అందించేవారు. సమాచారం అందుకున్న పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేవారు. ఒక డయల్ 100 కాల్, హైదరాబాద్ నుండి విశాఖపట్నం కంట్రోల్ రూమ్ కి, అచట నుండి స్టేషన్లకు మరియు స్టేషన్ల నుండి సంఘటన స్థలానికి చేరుటకు సుమారు 30 నుండి 40 నిమిషాలు వ్యవధి పట్టుచుండెడిది. దాని వలన విలువైన సమయము వృధా అవుచూ, బాధితులకు సకాలము లో సహాయము అందించుటకు ఇబ్బంది కలుగుచు ఉండుట వలన పోలీస్ అధికారులు అలోచించి బాధితులకు సరైన సమయములో సహాయము అందించుటకు గాను మరియు అత్యవసర ప్రతిస్పందన సమయాన్ని (యావరేజ్ రెస్పాన్స్ టైం) తగ్గించడానికి మరియు బాధితులను చేరుకోవడానికి గత సంవత్సరము 2018 జూలై నెలలో 'డయల్ 100' (అత్యవసర స్పందన కాల్) సౌకర్యం విశాఖపట్నం సిటీ పోలీస్ ప్రారంభించడమైనది. దీని వలన విశాఖపట్నం సిటీ పోలీస్ కంట్రోల్ రూం నందు నేరుగా కాల్స్ స్వీకరించి, కాలర్ తో మాట్లాడుచుండగానే, రిసీవర్ మరియు డిస్పాట్చెర్ యొక్క సమన్వయంతో, కాలర్ యొక్క లొకేషన్ మరియు సమాచారమును డయల్ 100 యాప్ లో ఒక్క క్లిక్ తో సంఘటన స్థలమునుకు సమీపంలో వున్న సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో గల బ్లూ కోల్ట్ , డి-కోల్ట్, రక్షక్ వాహనములకు మరియు గస్తీ సిబ్బందికి టాబ్స్ ద్వారా షేర్ చేస్తూ, VHF సెట్ ద్వారా అలెర్ట్ చేస్తూ వారికి సమాచారం అందించుచున్నారు. డయల్ 100 కాల్స్ కి ప్రాధాన్యము కల్పించే క్రమములో పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లకు 115 లా అండ్ ఆర్డర్, 38 క్రైమ్, 22 రక్షక్, 33 బ్లూ కోల్ట్, 31 డి కల్ట్ మరియు 3 బీచ్ మొబైల్స్ నకు టాబ్స్ కూడా ఇవ్వడం జరిగింది. అందువలన వారు ఈ టాబ్స్ సహాయముతో సుమారు 5 నుంచి 7 నిమిషముల లోపే, సంఘటన స్థలమునకు చేరుకొని, అచట పరిస్థితులను అదుపులోనికి తీసుకుని, సకాలములో ఫిర్యాదీకి తగు న్యాయము చేయుచున్నాము. కంట్రోల్ రూమ్ డయల్ 100 సిబ్బంది కూడా సంబంధిత పోలీస్ స్టేషన్ల వారిని అప్రమత్తం చేస్తూ, వారు సుమారు 7 నిమిషముల లోపే సంఘటన స్థలమునకు చేరుకొనే విధముగా చేయుచున్నారు. ఈ యొక్క డయల్ 100 ద్వారా ప్రజలకు ఆపత్కార మరియు విపత్కర సమయములలో అందుబాటులో వుంటూ సమగ్రమముగా సేవలను సకాలములో అందించగలుగుచున్నాము.

2018 వ సంవత్సరములో డయల్ 100 విశాఖపట్నం కమిషనరేట్ లో ప్రారంభించిన తర్వాత జులై నుండి డిసెంబర్ వరకు మొత్తం 6,808 కాల్స్ మరియు 2019 సంవత్సరమునకు గాను జనవరి నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు సుమారు 1718 కాల్స్ ఫిర్యాదుదారుల ద్వారా స్వీకరించి, వారికి తక్షణ సహాయము అందించగలిగినాము.

ఇది వరకు డయల్ 100 కాల్ ని స్వీకరించి, పిర్యాదుదారునికి చేరుకునేందుకు సుమారు 30 నుండి 40 నిముషాలు వరకు పట్టేది, కానీ ఇప్పుడు డయల్ 100 విశాఖపట్నం సిటీ నందు ప్రారంభించడం వలన మరియు టాబ్స్ సహాయముతో సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించడము వలన సిటీ సరాసరి రెస్పాన్స్ టైం 7:42 (ఏడు నిమిషాల నలబై రెండు సెకన్లు) నిమిషాలకు తగ్గినది. ఈ సందర్భముగా నగర ప్రజలకు ఎటువంటి పోలీస్ సహాయము అవసరమైనా, తక్షణమే డయల్ 100 కు ఫోన్ చేసి, పోలీస్ వారి యొక్క సేవలను వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాము.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ మేనిఫెస్టో



విశాఖ సిటీ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ మేనిఫెస్టో అని ద్రోణంరాజు అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో లోక్‌సభ, శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఆశావాహులతో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గెలుపు ఓటమిలతో సంబంధం లేదని అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని, సుదీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షోభాలను ఎదుర్కొందని మరలా అధికారంలోకి వస్తుందని రాష్ట్రంలో కూడా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని మళ్లీ ఆదరించే రోజు వస్తుందని అన్నారు. పార్టీ లీగల్ సెల్ చైర్మన్ సీహెచ్ సుందరరాయశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలు ప్రత్యేక హోదానే ప్రధాన ఎజెండాగా ఎన్నికల బరిలోకి వెలుతున్నారన్నారు. అయితే హోదా రాష్ట్రానికి ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ కాబట్టి ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధాని అయిన మరుక్షణమే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని ఇప్పటికే పలు సార్లు రాష్ట్ర ప్రజలకు తెలిపారని, దీనిని రాష్ట్ర ప్రజలు కూడా పూర్తి నమ్మకంతో ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమానికి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అధ్యక్షత వహించారు. అనంతరం పార్టీకి ప్రజా సేవకు కట్టుబడి ఉంటామని ఆశావాహులతో ప్రమాణం చేయించారు.

## వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా శివ



అనకాపల్లి .. అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శిగా గవరపాలెం ప్రాంతానికి చెందిన బొడ్డేడ శివ నియమితులయ్యారు. ఈమేరకు గుడివాడ అమర్‌నాధ్ ఆయనకు అభినందనలు తెలిపారు. మర్యాద పూర్వకంగా అమర్‌నాధ్‌ను కలిసిన శివను పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. తన నియామకానికి కారకులైన వారికి శివ కృతజ్ఞతలు తెలిపారు. వి. తాతయ్య, బుద్ధరాజు, ఎ. బుచ్చిరాజు, సాయి, కళ్యాణి, శ్రీను, రాఘవులు, బుద్ధ శ్రీను, బుద్ధ విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.

## 17న సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కొయ్యూరుః సింగవరిలో ఈ నెల 17న షిర్డిసాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు...ఉత్సవ కమిటీ తెలిసింది. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. మధ్యాహ్నం అన్నసమారాధాన, తరువాత వస్త్రధానం, పల్లకీసేవ, భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపింది.

**శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం.. విశాఖపట్నం జిల్లా**
**ఆర్.సి.నెం.సి3/01/2018, తేది. 12.02.2019**
**ఫోన్: 2764949, సెల్ నెం. 9959446669**
**బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామి వారి దేవస్థానంకు సంబంధించి మాధవదార యందు సుమారు ఎ॥5.98 సెం॥ల విస్తీర్ణము నందలి చలివేంద్రం ప్రతితోట ఫలసాయాన్ని, మాధవదార నందు పుష్పతోట సుమారు ఎ॥7.84 సెం॥లు, బిందెలపనస సుమారు ఎ॥13.61 సెం॥లు, లోవతోట సుమారు ఎ॥2.18 సెం॥ల ఫలసాయాన్ని, మాధవదార నందు చివుకుధార సుమారు ఎ॥68.00 సెం॥లు కల్లుకొండ సుమారు ఎ॥15.68 సెం॥లు తోట ఫలసాయాన్ని, శ్రీ స్వామివారికి చెందిన కృష్ణాపురం గోశాల యందు గల మామిడి చెట్ల ఫలసాయాన్ని 2019 సీజనకు మాత్రమే అనుభవించు లీజు హక్కునకు, శ్రీ స్వామివారి దేవస్థానమునకు చెందిన కాపుజగ్గారాజు పేట సర్వే నెం.62/1-ఎ॥1.11 సెం॥లు, సర్వే నెం. 62/2-ఎ॥10.10 సెం॥లు విస్తీర్ణములో గల వ్యవసాయ భూమిని మరియు పెందుర్తి సర్వే నెం.269, ఎ॥0.79 సెం॥లు వ్యవసాయ భూమిని అనుభవించు లైసెన్సు హక్కునకు తే.07.03.2019 దిన ఉదయం గం॥11.00ల నుండి కొండ దిగువ విజయరామరాజు కళ్యాణమండపము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

సం/- కె. రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి

### 20 నుంచి డివిజన్ మెగా క్రికెట్ టోర్నమెంట్

రోలుగుంటః మండలంలోని జానకి రాం పురంలో శ్రీపోతు రాజుబాబు తీర్ధ మహోత్సవం సందర్భంగా ఈ నెల 20 నుంచి డివిజనల్ మెగా క్రికెట్ టోర్న మెంట్‌ను నిర్వహిస్తు న్నట్లు ఉత్సవ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను శ్రీసిద్దవినాయక, గ్రామ పంచాయతీ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నార. ఈ నెల 18లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



# విజయభాను

సంపాదకీయం

## చట్టం చిక్కుల్లో విద్యార్థులు

గంపెడు ఆశలతో అమెరికాకు వెళ్ళిన వందలాది మంది మన దేశ విద్యార్థులు చట్టం చిక్కుల్లో చిక్కుకొని విలవిలలాడటం విషాదకరం. చట్టాన్ని అతిక్రమించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థుల్లో తెలంగాణ వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. చదువుకోవడానికి మాత్రమే అనుమతి పొందిన విద్యార్థులు, చదువు ముగిసిన తర్వాత స్వదేశం వెళ్ళకుండా, బోగస్ విద్యాసంస్థల్లో చేరి చట్టవిరుద్ధంగా కొనసాగుతున్నారనేది అమెరికా అధికారుల ఆరోపణ. ఈవిధంగా అక్రమంగా ఉంటున్నవారిని వల పన్ని పట్టుకోవడానికి అక్కడి అధికారులే ఒక బోగస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి, అందులో చేరినవారిని, చేర్పించినవారిని అరెస్టు చేస్తున్నారు. భారతీయ విద్యార్థుల ఫీజుల రూపంలో అమెరికాకు ఏటా ఆరు వందల కోట్ల డాలర్ల మేర ఆదాయం లభిస్తున్నది. అమెరికాకు భారత దేశంతో సౌహార్ద్ర సంబంధాలున్నాయి. భారతీయులు అమెరికా ఆర్థి క వ్యవస్థ బలోపేతానికి ఎంతో సేవలు అందించారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు కూడా విద్రోహులో, ఉగ్రవాదులో కారు. పొట్ట పోసుకోవడానికి వచ్చిన విద్యార్థులపై మానవీయంగా వ్యవహరించడం అమెరికా బాధ్యత. అమెరికాలో బోగస్ విశ్వవిద్యాలయాలున్న మాట నిజం. అటువంటివాటిలో కొందరు విదేశీ విద్యార్థులు చేరుతున్నదీ నిజమే. ఈ అక్రమ పోకడల ను మార్గాలను అరికట్టాలంటే, అమెరికా అధికారులు చేయాల్సింది ప్రమాణాలు లేని విశ్వవిద్యాలయాలను అరికట్టడం. నిబంధనలను కఠినంగా అమలుచేయడం. కానీ బోగస్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి విద్యార్థులను ప్రలోభపెట్టి, శిక్షించడం ఎంతవరకు నైతికమనే ప్రశ్న తలెత్తుతున్నది. అమెరికాలో చట్టానికి చిక్కిన విద్యార్థులు తప్పు తెలిసి చేసినా ఏ పరిస్థితుల్లో చేశారనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలె. సాధారణంగా అమెరికాకు భారతీయ విద్యార్థులు రుణం తీసుకొని వెళ్తారు. రెండేండ్ల చదువు తర్వాత ఉద్యోగానికి అనుమతి లభిస్తుందో లేదో తెలువదు. తీరా ఉపాధి వీసా లభించకపోతే మరో రెండేండ్ల కోర్సులో చేరి అక్కడే కొనసాగుతారు. ఫీజుల కోసం, బతుకడానికి కష్టాలు మొదలవుతాయి. ఇవన్నీ తమను ప్రేమతో పెంచిన తల్లిదండ్రుల కు కూడా చెప్పుకోలేని దయనీయస్థితి వారిది. కళాశాలలో చేరిన మొదటిరోజు నుంచే ఐచ్ఛిక ఆచరణాత్మక శిక్షణ (ఓపీటీ) లభించిందీ అంటే ఆ విశ్వవిద్యాలయంపై అనుమానం రావలిసిం దే. కానీ అటువంటి విద్యాసంస్థ దొరుకడమే మహాభాగ్యంగా విద్యార్థులు భావిస్తారు. అక్కడి పరిస్థితిపై అందరికి పూర్తి అవగాహన ఉండదు. పల్లె నుంచి పట్నం పోయినా, అమెరికా తదితర దేశాలకు వెళ్ళినా వలసపోయిన వారి ఆలోచనాధోరణిపై తమకన్నా ముందువచ్చిన వారి అనుభవాల ప్రభావం ఉంటుంది. అమెరికా పాలకు లు తమకు చౌకగా శ్రమజీవులు కావాలనుకున్నప్పుడు, చట్ట విరుద్ధంగా ఉంటున్న వారిపట్ల, చదువుతూ ఉద్యోగాలు చేస్తున్న వారిపట్ల చూసీ చూడనట్టు వ్యవహరించారు. ఈ అనుభవాలె ఇక్కడినుంచి అనేకమంది యువతీ యువకులు అప్పుచేసి అమెరికా వెళ్ళడానికి ప్రేరణగా మారాయి. కానీ అమెరికా పాలకులు తమ అవసరం తీరిన తర్వాత నిబంధనలను కఠినంగా అమలుచేస్తున్నారు. ఈ విధానపరమైన మార్పు విద్యార్థుల నెత్తిపై పిడుగుపాటుగా మారింది. తల్లిదండ్రులు ఎంతో ప్రయాసపడి అమెరికాకు పంపిస్తే, ఉత్త చేతులతో తిరిగిరావడం విద్యార్థులకు బాధగానే ఉంటుంది. కానీ మెడపట్టి గెంటుతున్నప్పుడు, గౌరవంగా తిరిగివచ్చి స్వదేశంలో కానీ మరో దేశంలో కానీ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడమే ఉత్తమమైన మార్గమని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. అమెరికాలో దిక్కుతోచకుండా ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి టీఆర్ఎస్ అనుబంధ విభాగం, కొన్ని ప్రవాస సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమైన ది. తెలంగాణ సమాజం కూడా వచ్చే విద్యార్థులకు నైతిక మద్దతు ఇవ్వాలె. తప్పయినా ఒప్పయి నా అమెరికా ప్రభుత్వం తన అవసరాలకు తగినట్టు తన విధానాలను అమలుచేస్తున్నది. కానీ మనం చేయవలసిందేమిటనేది కూడా ఆలోచించాలె. భారత ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులను ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి తన శక్తిమేర కృషిచేయాలె. ఈ సమస్యను ఇక్కడి తో వదిలేయకూడదు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ సమాజం ఈ పరిస్థితులపై మరింత విస్తృత చర్చ జరుపాలె. ఒకప్పుడు వైద్యులు, ఆ తర్వాత ఇంజినీర్లు - ఇంకా భిన్నరకాల ఉన్నత విద్యావంతులను అమెరికా అవసరాలకు తగినట్టు తయారుచేయడం తప్ప మనకు గత్యంతరం లేదా అనేది నిపుణులు ఆలోచించాలె. యువతకు ఇతర దేశాలకు వెళ్ళవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి?

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



విజయనగరం : తొలి దళిత కాంగ్రెస్ ముఖ్యమంత్రి క్రీ॥శే॥ దామోదరం సంజీవయ్య 98వ జయంతి కార్యక్రమం గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బొంగ భానుమూర్తి అధ్యక్షతన జరిగింది. ముందుగా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు వేసి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ తొలి దళిత కాంగ్రెస్ ముఖ్యమంత్రి దామోదం సంజీవయ్య 11.01.1960 నుండి 11.03.1962 కాలంలో 38 సంవత్సరాల పిన్న వయస్సులో కావడం, రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేయడం జరిగిందన్నారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో జన్మించి, ఉపాధ్యా యుడుగా, న్యాయవాదిగా 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి రావడం, దానికి సంబంధించి ప్రొవిజనల్ సభ్యుడు కావడం ఆయన విశిష్టతకు మైలురాయి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఈ దేశంలో దళిత, ఆదివాసులకు రాజ్యాధికారం అధించగలు గుతుందని దానిలో భాగంగా కె.ఆర్.నారాయణ్ దళిత రాష్ట్రపతి చేయడం, మహారాష్ట్రకు దళిత ముఖ్యమంత్రిగా సుశీల్ కుమార్ షిండేను చేయడం, లోక్ సభకు దళిత మహిళను లోక్ సభ స్పీకర్‌ను చేయడం, ప్రస్తుతం లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడుగా మల్లిఖార్జున ఖర్గేను నియమిం చడం కాంగ్రెస్ పార్టీ ఆనాటి నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, నేటి రాహుల్ గాంధీ వరకు చెందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సనమనేటి శ్రీనివాస్, సుంకరి సతీష్, సరగడ రమేష్, సరీఫ్, చంద్రశేఖర్,మధు, ఈశ్వరరావు, అప్పలనాయుడు, చింతపల్లి శ్రీను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెమోను నిరసిస్తూ కాంట్రాక్టు లెక్చరర్స్ ఆందోళన

నర్సీపట్నం : ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపులో భాగంగా కాంట్రాక్టు లెక్చరర్స్‌కు 60 సంవత్సరాల వరకూ కొనసాగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన భద్రత లేని మెమోను నిరశిస్తూ నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ ఆ కాఫీలను గురువారం తగులబెట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు బిఎస్ఆర్.శర్మ మాట్లా డుతూ ప్రభుత్వం తమకు తీవ్రంగా మోసం చేసిందన్నారు. తమకు ఇస్తామన్న భద్రతను ఇవ్వకపోగా వీరు ప్రభుత్వ ఉద్యోగులు కారని, అవమానించిన మెమోను జారీ చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం నియమించిన ఎంఎల్‌సి కమిటీ సిఫార్సును వెంటనే అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు లెక్చరర్లకు బేసిక్‌తో పాటు డిఎ కూడా వర్తింపజేయాలన్నారు. పిఆర్‌సి పెరిగినప్పుడల్లా కాంట్రాక్టు లెక్చరర్లకు ఆటో మేటిక్‌గా అమలు అయ్యేలా ఉత్తర్వుల్లో పొందుపర్చా లన్నారు. రెగ్యులర్ అధ్యాపకులకు ఉండే సాధారణ సెలవులను వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం ప్రకటించిన జిఒను తక్షణమే విడుదల చేయాలన్నారు.



మెమో కాఫీని తగులబెడుతున్న కాంట్రాక్టు లెక్చరర్స్

ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ముత్యాలనాయుడు, కెసిహెచ్.మణి, సిహెచ్.కృష్ణంరాజు, పి.శ్రీనివాసరావు, ఎం.గణేష్, వి.శ్రీనివాస్, కె.సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నర్సీపట్నం ఆర్డీవోగా గోవిందరావు బాధ్యతలు స్వీకరణ

నర్సీపట్నం : నర్సీపట్నం ఆర్డీవోగా ఆర్.గోవిందరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన విశ్వేశ్వరరావుకు పార్వతీపురం ఐటిడిఎ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్)గా, కురుపాం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా బదిలీ అయింది. ఆయన స్థానంలో విశాఖ ఎపిఐఐసి ఉప కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆర్.గోవిందరావు నియమితు లయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## సుజల స్రవంతి కాలువల నిర్మాణానికి సర్వే

చీడికాడ : సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా కాలువల తవ్వకానికి సర్వే పనులు మొదలయ్యాయి. బుచ్చెయ్యపేట మండలంలో ఈ సర్వే పనులు చురుగ్గా సాగుతున్నాయి. అన్ని గ్రామాల్లోని భూములకు నీరందిం చడానికి వీలుగా సర్వేచేసి లెవెల్స్ తీస్తున్నారు. సుజల స్రవంతి తొలిదశ పనులను రూ.2,200ల కోట్లతో చేపడు తున్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన హెచ్ఈఎస్ సంస్థ కాంట్రాక్టును దక్కించుకుంది. పంగిడి, తోటకూరపాలెం గ్రామాల మధ్యలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించనున్నారు. అక్కడి నుంచి కాలువల ద్వారా ఆయకట్టు భూములకు సాగునీరందిస్తారు. గ్రావిటీ ద్వారా నీరు రావడానికి కాలువలను ఎక్కడ నుంచి ఎంత లోతులో తవ్వాలనే దానికోసం సర్వే చేసి లెవెల్స్ తీస్తున్నారు. మండలంలోని పెదమల్లాం, రాజాం, గున్నెంపూడి, కొండపాలెం, కె.పి.అగ్రహారం, పొట్టిదొరపాలెం, ఎల్.సింగవరం, లోపూడి, లింగభూపాలపుర అగ్రహారం, బంగారుమెట్ట, వడ్డాది తదితర గ్రామాల మీదుగా సర్వే చేపట్టారు. హెచ్అండ్ఎస్ సంస్థ సర్వే చేసి జల వనరుల శాఖ ఇంజినీర్లకు నివేదిక సమర్పిస్తుంది. దీనిపై ఇంజినీర్లు నిర్ణయం తీసుకుని కాలువల తవ్వకానికి ఆమోదం తెలుపుతారు. ఆ తర్వాత నుంచి కాలువల పనులు జరగనున్నాయి.

## సమకవి సమయం

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : దశమి ఉ.8.34; మృగశిర ఆ.4.49; రా.వ.12.50ల 2.21

శుక్రవారం 15-02 -2019

a **మేషం** : వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి.

b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది.

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి.

f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. ఉపాధ్యా యులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

## ఈనెల 16,17 తేదీలలో యువతరంగ్ ఉత్సవాలు




కళాశాల సిబ్బందితో విద్యార్థులు.

పెదగంట్యాడ : ఇంజినీరింగ్ విద్యార్థులకి విద్యతో పాటు నిర్వహణ నైపుణ్యం పెంపొం దిచినేదుకు ప్రతి సంవత్సరం య ు వ త ర ం గ్ నిర్వహిస్తున్నామని దువ్వాడ విజ్ఞాన ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.మధుసూదన్ రావు అన్నారు. దువ్వాడ విజ్ఞాన కాలేజీ ప్రాంగణం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ నెల 16,17 వ తేదీలో 2019 యువతరంగ్ ఉత్సవాలు చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నన్నామన్నారు. గతవారం నుండి విద్యార్థులకి క్రీడల పోటీలు, సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయన్నారు.

యువతరంగ్ మొదటి రోజు పూర్వ విద్యార్థులకి వారి తల్లి తండ్రులకు సన్మానం చేపడతామని, ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్య అతిధులు గా టెక్ సిస్టమ్స్ డైరెక్టర్ శ్రీవత్స నాగరాజయ్య, సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్ అఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ ఎం.పి దుబే, పాల్గొంటున్నారన్నారు. రెండొవరోజు ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ అఫ్ ఇండియా పూర్వ చైర్మన్ పి. సుధాకర్, గుంటూరు టబాకో కేంద్రం కార్యదర్శి అడ్డంకి శ్రీధర్ బాబు, లెఫ్టనెంట్ కమాండర్ స్వాతి పాల్గొంటారన్నారు. యువతరంగ్ కన్వీనర్ డాక్టర్ కె మధు సుధన్ రావు మాట్లాడుతూ బయట కళాశాల నుండి వచ్చే విద్యార్థులకు 16,17 తేదీలో కబడ్డీ, కో కో, బాస్కెట్ బాల్, వాలి బాల్, ఫుట్ సోల్, అథ్లెటిక్స్, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నామని ,ఇప్పటికి బయట కాలేజ్ విద్యార్థులు సుమారు 1000 మంది రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ బి అరుంధతి, డాక్టర్ వి శేషరావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలో మహిళలకు తీరని అన్యాయం



ధర్నా చేస్తున్న జనసేన నాయకులు.

పెదగంట్యాడ : టీడీపీ పాలనలో మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందని, పసుపు కుంకుమ పేరుతో చెక్కులు ఇచ్చి మహిళలను మభ్య పెడుతున్నారని విశాఖపార్లమెంటరీ రీజినల్ సెక్రటరీ కోన తాతారావు అన్నారు.

ఈ మేరకు గురువారం సాయంత్రం జనసేన ఆధ్వర్యంలో జీవీఎమ్‌సి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో కోన తాతారావు మాట్లాడుతూ టీడీపీ నాయకులు డ్వాక్ర మహిళలకు పసుపు,కుంకుమ పేరుతో చెక్కులు ఇచ్చి, వచ్చే ఎన్నికలో మరల టీడీపీ కి ఓటు వెయ్యాలని వారితో దేవాలయలో ప్రమాణం చేయించటాన్ని నిరసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి బలిశెట్టి సత్యనారాయణ, గంపల గిరిధర్ , రాఘవరావు, గడసల అప్పారావు , పసుపులేటి ఉష కిరణ్, గుంటూరు భోతి, ఉష శ్రీ, త్రివేణి, జయనాయుడు, శరని దేవి, ప్రశాంతి, కళావతి, కసిరెడ్డి సుజాత అధిఖ సంఖ్యలో మహిళలు ప్లాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

# వెలుగు సిబ్బంది నిర్లక్ష్యంతో వేరే ఖాతాలో డబ్బులు జమా

అరకులోయ : అరకులోయ మండలం యండపల్లి వలస గ్రామానికి చెందిన చందకి.మొత్తి భర్త అయినా చందకి.సత్యనారయణ గత ఏడాది జనవరి నెలలో మరినించాడు ఆమె కి వచిన చంద్రన్న భీమ డబ్బులు 1.95000 రూపాయలు అదే గ్రామానికి చెందిన కిల్లో.రోయిల ఖాతాలో వెలుగు సిబ్బంది తప్పిదం,నిర్లక్ష్యం కారణంగా వేరే వ్యక్తి ఖాతాలో జమా అవ్వడంతో స్తానీక సి.పి.ఎం రాష్ట్ర కమిటి కిల్లో.సురేంద్ర మాజి.సర్పంచ్ లకే.మహదేవ్ గురువారం డబ్బులు ఇప్పించడం జరిగింది.



# ప్రారంభోత్సవాలకు పరుగులు తీస్తున్న ప్రజాప్రతినిధులు

**- మేము లేకుండా ఎలా చేస్తారు, ఆపాలన్న అమాత్యులు - జిల్లా కలెక్టర్ ఆదేశాలను పక్కనపెట్టిన అధికారులు - అయోమయంలో కింది స్థాయి ఉద్యోగులు**

నర్సీపట్నం : ఎన్నికలకోడ్ ఏ ఘడియైనా రావచ్చని ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులు పరుగులు తీస్తున్నారు. మేం లేకుండా ఎలా చేస్తారని అమాత్యుల ఆదేశాలతో అన్ని సిద్ధం చేసినా ఆపేశారు. జిల్లా కలెక్టర్ గత వారంలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వాటిని స్వాదీనం చేసుకోండని చెప్పినా అధికారులు పెడచెవిన పెట్టారు. దీంతో ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుందని తెలిసినా అధికారులు పట్టనట్టుఉన్నారు. గురువారం జిల్లాలోని పలు ప్రదేశాల్లో రెండేళ్లుగా నిర్మాణాలు పూర్తయిన వాటిని ప్రారంభించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పరుగులు పెట్టారు. నానా హైరానా చేసి కింది స్థాయిని ఇబ్బందులు పాలు చేశారు. సహకరించని వారిని సైతం పక్కన పెట్టి అధికారులే రంగంలోకి దిగారు. అయిపోతుందిలే అనుకున్న సమయంలో మేము లేకుండా చేసెస్తే ఎలా..? ఆపండి అని అమాత్యులు అనడంతో అంతా చీదరించుకుంటున్నారు. మరి ఇంత శాడిజం ఉండకూడదు. అలాంటప్పుడు ముందే చెప్పాలని పలువురు సడుగుకుంటున్నారు. ఒక కార్యక్రమానికి కింది స్థాయి ఉద్యోగుల చేతిసమురు, ఆందోళన ఇవన్నీ గుర్తించకపోవడం వలన వచ్చే నష్టాన్ని పూరించుకోగలమా అని ఆలోచించకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికే అధికారులు అందరూ ముఖ్యమంత్రి తీరుని ఎండగడుతున్నారు. అమాత్యులూ అదే తీరు అనుసరిస్తే తమకు దిక్కెవరని అనుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను కాదని రాజకీయ నాయకులకు తాళాలు కొట్టడానికి నిలిపివేసిన ప్రారంభోత్సవాలపై తమకు తగిన బుద్ది చెప్పారని అధికారులు ఆత్మ విమర్శ చేసుకుంటున్నారు.



గురువారం ప్రారంభానికి సిద్ధపడి నిలిచిపోయిన పంచాయతీ భవనం

# పింఛన్ల పంపిణీలో జాగ్రత్తలు పాటించాలి

## ఇన్‌ఛార్జి ఎంపీడీవో శర్మ

ఎస్.రాయవరం : గ్రామాల్లో పింఛన్లు పంపిణీలో జాగ్రత్తలు పాటించాలని మండల పరిషత్ సూపరిండెంట్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో శర్మ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో పింఛన్లు పంపిణీ చేసే అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛను నగదు పెంచడంతో మరింత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొన్ని గ్రామాల్లో పింఛను ఇచ్చే సమ యంలో డబ్బులు తీసు కుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఇటీల బంగారమ్మ పాలెం ఇదే సమస్యపై విచారణ చేశామని తెలిపారు. ఎన్నికలు జరగనున్న తరుణంలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. పింఛన్లు పంపిణీ చేసే అధికారులకు కేటాయించిన గ్రామాల్లో అధి కారులు లబ్ధిదారులకు అందు బాటులో వుండాలని సూచించారు.ఈ సమా వేశంలో ఈవోపిఆర్‌డి కె.కొండల రావు, పంచాయితీ కార్య దర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవనం

విజయనగరం : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక 19వ వార్డు జొన్నగుడ్డి ప్రాంతంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతీ ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఓడి ఎఫ్‌లో భాగంగా పట్టణంలో చాలా వరకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించామన్నారు. అవసరమైనచోట సామూహిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసామన్నారు.

# రహదారి భద్రత ప్రాధమిక బాధ్యత

## - ఆర్టీసీ డిపో మేనేజర్ బాపిరాజు



విజయనగరం : రహదారి భద్రత ప్రాధమిక బాధ్యత అని ఆర్టీసీ డిపో మేనేజర్ బాపిరాజు అన్నారు. 30వ రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని అలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 మరియు ఏపిఎస్‌ఆర్టీసీ సంయుక్తంగా కొత్త అగ్రహారం లోని ఉమాభారతి డిగ్రీకాలేజీలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడుతూ అతి వేగం, నిద్రలేమి, నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్‌టేకింగ్ ప్రమాదాలకు కారణమని అన్నారు. హెల్మెట్‌ను ధరించాలని, సీట్‌బెల్టు ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, రోడ్డు దాటేటప్పుడు చూసుకోవాలని, కుక్కలు, పందులు, గేదెలు, ఆవులు వంటి జంతువులు అడ్డుగా వచ్చే ప్రమాదం ఉన్నందున సాధ్యమైనంత నెమ్మదిగా వాహనాలను నడపాలని అన్నారు. లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ సురక్షితంగాని వాహనాలలో ప్రయాణించరాదని, వేలాడుతూ వెళ్లరాదని, మితిమీరిన లోడుతో గల ఆటోలలో ప్రయాణిం చరాదని సూచించారు. ఈ సదస్సులో క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, వనితాక్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, కాలేజీ కరస్పాండెంట్ బి.ఏ.రావు, ప్రిన్సిపాల్ అనిల్, కామర్స్ విభాగపు అధిపతి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విజయనగరం: జిల్లాలోని భోగాపురం మండలం దిబ్బలపాలెం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, గనులు, భూగర్భ శాఖామాత్యులు ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు,ప్రాధిమిక వైద్య శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ డా.శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్, ఎస్పీదామెదర్ అధికారులు ముఖ్యమంత్రికి చంద్రబాబునాయుడు ఘన స్వాగతం పలికారు. విఐపి లాంజ్ వద్ద వాతావరణాన్ని చూసి ఊటీలో ఉందని పలువురు మంత్రులు వ్యాఖ్యానించారు.

# సింహాద్రినాధున్ని దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం : సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం నాడు వివిద ప్రముఖులు స్వామివారిని దర్శించు కున్నారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో కేంద్ర విజిలెన్స్ కమీషన్ కె వి చౌదరి ఐ ఆర్ ఎస్ మరియు స్టీల్ ప్లాంటు సీఎండీ పి కె రథ్ స్వామివారిని దర్శించుకున్నారు సింహగిరికి చేరు కున్న వీరికి ఆలయ ఆధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనం తరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్న వీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు వీరికి అందజేశారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



సబ్బవరం : మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు గురువారం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ముందుగా 25 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన బిసి భవనానికి శంకుస్థాపన చేసారు.పోలీస్‌స్టేషన్ ప్రక్కన 32 లక్షల నిధులతో అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.అనంతరం ప్రభుత్వ హాస్పటల్ దరి ఎన్నికల కోడ్ వస్తున్న తరుణంలో ముందుగా తాత్కాలిక అన్నక్యాంటీన్‌ను ప్రారంభిం చారు. ఈ అన్నాక్యాంటీన్‌లో రోజుకు 300 మంది వరకు మధ్యాహ్న భోజనం లభిస్తుం దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నాక్యాంటీన్ తాత్కాలికంగా ప్రారంభించామని, పోలీస్ స్టేషన్ దరి అన్నా క్యాంటీన్ భవనం పూర్తయిన తరువాత ఈ తాత్కాలిక అన్నా క్యాంటీన్‌ను అక్కడకు తరలిస్తామన్నారు. అంతేకాకుండా డ్వాక్రా మహిళలకు 93 లక్షల సెల్‌ఫోన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రతి గ్రామంలో ఒక కమ్యూనిటీ హాలును 14 లక్షల నిధులతో నిర్మిస్తుందన్నారు.ప్రతి రైతుకు రైతు భరోసా కింద 10 వేల రూపాయలు ఇస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు ఇస్తే దానికి 4 వేలు రూపాయలు కలిపి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కౌలు రైతులకు ఈ పదివేలు రూపాయలు రైతుల ఖాతాలోకి చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మిడతాడ మహలక్ష్మినాయుడు, గండి దేముడు, గండి ముత్యాలనాయుడు, గవర అప్పారావు, రేషిపూడి రమణ, పోతల కనకరాజు, కొత్తూరు గెడ్డప్ప, బుచ్చిరాజు, కె శ్రీను, మడ్డు సూర్యనారాయణ, పల్లా తాతారావు, ఆదిరెడ్డి పోతుబాబు, గొర్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిట్టివలస జ్యూట్ మిల్ తెరిపించాలని పాదయాత్ర

భీమునిపట్నం : తగరపువలస చిట్టివలస జ్యూట్ మిల్ ను వెంటనే తెరిపించాలనీ శుక్రవారం చిట్టివలస జ్యూట్ మిల్లు నుంచి విశాఖ కలెక్టర్ ఆఫీస్ వరకు సిఐటియు-జనసేన ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించున్నామని జనసేన పార్లమెంటరీ అర్గ నైజింగ్ సెక్రెటరీ ఆలివర్ రాయి తెలిపారు. చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్ లో శుక్రవారం ఉదయం 7గంటలకు ఈ పాదయాత్ర. మొదలు అవుతాదాని అనందపురం, మదురవాడ. ఇసుకతోట, మీదుగా సుమారు సాయంత్రం మూడు గంటలకు కలెక్టర్ ఆఫీసు చేరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్.అప్పలనాయుడు, డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి జనసేన సిఐటియు - జనసేన నాయుకులు పాల్గొంటారని తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక : 63వ వార్డ్ బీ.సి. రోడ్ అభివృద్ధి పనులలో భాగముగా సుమారు 52 లక్షలతో రోడ్లు మరియు డ్రైనేజీ పనులను గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో నియోజకవర్గములో 66 కోట్ల రూపాయలతో ఇంకా అభివృద్ధి నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. నియోజక వర్గములో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక నాయకుల సమక్షంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమములో వార్డు అధ్యక్ష కార్యదర్శులు గోమా డా వాసు, మహమ్మద్ మూర్తజా, మహమ్మద్ రఫీ,జీ.వీ.యమ్.సి. అధికారులు సివిల్ డీ.ఈ. ఏ.ఈ. సిగటాపు సుజాత, తుంపాల తాతారావు, సీ.హెచ్. నాగేశ్వర రావు, ఆవాలా శివ, కోటి, వీరుల సూర్యనారాయణ, బెల్లం పవన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సబ్బవరం ఎంపీడీఓగా కె.కన్నంనాయుడు

సబ్బవరం : సబ్బవరం నూతన ఎంపీడీఓగా కె. కన్నంనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మండలంలో ఎంపీడీఓగా పనిచేసిన కన్నం నాయుడు సబ్బవరం నకు బదిలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.




**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL. JUNIOR CIVIL JUDGE : VISAKHAPATNAM.**
**O.S.703/2018**

**Between:**
**State Bank of India, RACPC-II, situated at N.A.D.Kotha Road, Visakhapatnam, represented by its Manager ...Plaintiff**

**And:**
**1.K.Sravani Kumar**
**2.K.Santha Rao ...Defendants**

**Notice to Defendants**

**To)**
**1). Kumari.Kannepalli.Sravani Kumari, C/o.Sri.Santha Rao, D.No.40-2-323, Near Joseph School, Kailasapuram, Santhipuram, Visakhapatnam-530016.**
**2) Sri.Kannepalli Santha rao, C/o. Sravani Kumari, D.No.40-2-323, Near Joseph School, Kailasapuram, Santhipuram, Visakhapatnam-530016.**

Take notice that the above named plaintiff Bank filed the suit aganist both of you for recovery of **Rs.1,83,888/-(Rupees One Lakh Eighty Three Thousand Eight Hundred and Eighty Eight only)** with interest and costs. The same is posted for your apppearance before the captioned court on **05-03-2019 at 10.30 A.M.** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

**A.PRASADA RAO, B.com., B.L**
**Advocate,**
Visakhapatnam **#50-50-33/2/1, Beside Gurudwar,**
Date : 13-02- 2019 **NH-5 Road, Visakhapatnam.**
**Cell : 9849121666**


# విలువల్లేనో మోడి

విజయనగరం: కుటుంబ విలువలు లేని వ్యక్తి మన ప్రధాని నరేంద్రమోడి అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వి4మర్శించారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులు తీసుకుంటారు. కనీసం వీరు ఒక్కసారి కూడా తలాక్ చెప్పకుండా భార్యనుంచి విడిపోయారని దుయ్య బెట్టారు. గురువారం విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానించారు. నాది ఉన్నత విలువలున్న కుటుంబం నారా లోకేష్, దర్శాష్ ఇలా మా కుటుంబాలు అన్ని సంప్రదాయబద్ధంగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు.

# అవంతికి కృతజ్ఞత లేదు

విజయనగరం: విఖాఖ జిల్లా అకాపల్లి ఎం.పి అవంతి శ్రీనివాస్ వైఎస్‌ఆర్‌సిపిలో చేరిన తదుపరి అ అంశంపై దేశం నేత చంద్రబాబు మాట్లాడుతూ అవంతికి కృతజ్ఞత లేదు. ఈ దశలో పదవి కోసం పార్టీలు ఫిరాయించాడు.

అలాంటి వారికి ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.

# గ్రూప్ 1,2 లకు ఉచిత శిక్షణ

భీమునిపట్నం : ఏ.పి.పి ఎస్ గ్రూప్ 1, గ్రూప్ 2 త్వరలో నిర్వహించే పరిక్షలకు స్థానిక చిన్న బజార్ లకో ఉన్న మొకనారాయణ రావు మోమోరియల్ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ తో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నామని డైరెక్టర్ కె..ఎస్.ఆర్.కృష్ణారావు తెలిపారు. ఇది వరలో జరిగిన గ్రూప్ 2, గ్రూప్ 3,మరియు వి.ఆర్ ఓ ల పరీక్షలకు శిక్షణ ఇచ్చామని అందులో సెలక్ట్ అయిన వారు ప్రస్తుతం రెవెన్యూశాఖ విశాక జిల్లా లోనే పనిచేస్తున్నారని తెలిపారు. పైన ఉదాహరించిన పరిక్షలకు హాజరు అయ్యేవారికీ ఉచితం గా శిక్షణ ఇస్తామని ఆశక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం 89856 47419 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని ఆయన కోరారు.


**కావలెను**
**MATHS FACULTY**
**VI th X th Class**
**Evining 6 to 8 PM**
**TPT Colony,**
**Seethammadhara**
**Visakhapatnam - 13**
**9182876798**


# స్కూల్ బిల్డింగ్ కీ శంకుస్థాపన

భీమునిపట్నం : భీమిలి జోన్ 14 వార్డ్ రాయిప్పాలెం లో ఉన్న అల్లూరి సీతారామ రాజు జీ.వి.ఎం.సి.ఉన్నత పాటశాల నిర్మాణం కోసం సుమారు 83 లక్షల తో నిర్మించడానికి మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఏ.ఎన్. రాజు,ఎం. పి.పి యరబాల క్రిష్ణవేణి అనీల్ ప్రసాద్ లు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో టి.డి.పి. డివిజన్ కార్యదర్శి గొలగాని నరేంద్ర,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొండా. నరసింహమూర్తి, డెక్కతి.సూర్యనారాయణ, కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


**ఉత్తర రైల్వే**
**సవరణ**

**ఫైలు నెం. సిఐడి/ఎస్ఎల్ఆర్/ఎన్ఎల్‌పి/ఆర్‌పి-విఐటిటి/2017**
**రిఫరెన్స్: టెండరు తెరుచు తేది: 22.02.2019 (ఐఆర్ఇపిఎస్ పోర్టల్ ద్వారా)**
**1. ఆంగ్లం మరియు హిందీ ఎన్ఐటి యొక్క ఐటం నెం.** 26: రైలు నెం. 12722 ఎక్స్‌ప్రెస్ **హెచ్ఎన్‌జెడ్ఎమ్ - హజ్రత్ నిజామొద్దీన్** నుంచి హెచ్‌వైబి - హైదరాబాద్ డెక్కన్ వరకు **(ఎఫ్-2)** కంపార్ట్‌మెంటుకు సంబంధించి ఎన్ఐటి సాంకేతిక కారణాల వలన విత్‌డ్రా చేసుకొనబడింది.
ఎన్ఐటి యొక్క ఇతర వివరాలు యదాతథం. **448/2019**
**వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు**

## తాణాంలో చంద్రన్న పెళ్ళికానుక అందజేత



పరవాడ: పరవాడమండలము తాణాం గ్రామంలో గురువారము పైల అప్పారావు, శ్యామలకు చంద్రన్న పెళ్ళికానుకను అందజేసారు. ఈ పెళ్ళికానుకను పరవాడ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు చేతులు మీదగా వదువు, వరుడులుకు అందజేసారు. ఈ కార్యక్రమంలో రొంగలి గోపాలకృష్ణ, మాజీసర్పంచ్ పైలరామారావు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

యానాం: స్థానిక కొత్తబస్టాండ్ మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం ఆవరణలో బిహారీ సమ్రిది ఉత్సవంలో భాగంగా వెండర్ ఫుడ్ ఫెస్టివల్‌ను పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ప్రారంభించారు. గురువారం సాయంత్రం మున్సిపల్ శాఖ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ రకాల ఆహార పదార్థాల వంటల ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఆహార పదార్థాలు కొనగోలుచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పరిపాలనాధికారి మాట్లాడుతూ యానాం ప్రాంతంలో మున్సిపల్‌శాఖ తొలిసారి ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించడం శుభపరిణామమన్నారు. ప్రస్తుత సమాజంలో ఆహాపదార్థాలు అన్ని కలుషితంతో నిండి ఉన్నాయని దీనివలన అనేక రోగాల భారీన పడి మృతి చెందిన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార పదార్థాలను నాణ్యతగా చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కల్తిపదార్థాలను తినకుండా అలా పంపిణీచేసేవారిపై ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకొనే అవకాశాలు ఉన్నాయన్నారు. యానాం ప్రాంతంలోని ప్రతి వ్యాపారి ఆహార పదార్థాల అమ్మకాలలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీఠ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, ఎఇ మేడిశెట్టి రామలింగేశ్వరరావు, జెఇ మనోహర్, కుమార్, ఐ వెంకటరమణ, ఉద్యోగులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## 33 వార్డులో వైకాపా నాయకులు పర్యటన



విశాఖపట్నం: గురువారం సాయంత్రం 33 వ వార్డు 80 ఫీట్ రోడ్డు, తాటిచెట్ల పాలెం,64, బూత్ లలో వైస్సార్ కాంగ్రెస్ 33 వార్డు అధ్యక్షులు దుప్పల పూడి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు 33వ వార్డు అధ్యక్షులు దుప్పల పూడి శ్రీనివాస్, ఆళ్ళ శ్రీను, బి.గంగా మహేష్, బి.ఈశ్వరరెడ్డి, బి.శ్రీను, సుహసిని, పద్మ శేఖర్, కుమార్, మీసాల అప్పారావు, యం.డి.గౌస్, తులసి రామ్, కాధర్, రాయుడు శ్రీను, పైడి.రమణ, కె.పి.రత్నా కర్, పి.సునీత, షేఖ్.బాబ్జీ, బి.రామలక్ష్మి, హరిపట్నాయక్, కె.చిన్నా, నంభాళ్ళ ఈశ్వరరావు, బి.గోవింద్, యస్.ఎ.స్వామి, పి.చంద్ర శేఖర్ రెడ్డి, పి.సుజాత, టి.అనురాధ, జి.కృపా,బాబ్ జాన్, పి.పద్మ, కె.రమణమ్మ, ప్రసాద్, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## బాధితుడు కుటుంబాన్ని ఆదుకున్న: ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం: జీవీఎంసీ 49 వ వార్డు ప్రకాష్ నగర్ లో నివాసముంటున్న బాధితుడు సోంబాబుకు కొంతకాలంగా దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం మహాత్మా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు బాధితునకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు చొరవతో రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధుల నుంచి రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిన ట్లు దీనిపై ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం బాధిత కుటుంబ సభ్యు లకు సంబంధిత పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలపు జోగిబాబు రాము సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇ.వి.ఎం.లు వినియోగంపై ఆర్డివో శిక్షణ



పెద్దాపురం: ఇ.వి.ఎం. - వివి ప్యాట్‌లతో ఓటు హక్కు వినియోగంపై 39 పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో పెద్దాపురం ఆర్డివో మరియు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎన్.ఎస్.వి.బి. వసంత రాయుడు గురువారం ఆర్డివో కార్యాలయంలో అవగాహన, మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామంలో గల ప్రతి పోలింగు స్టేషన్ పరిధిలో 10 శాతం మంది ఓటర్లకు ఇ వి ఎం ల ద్వారా ఓటును వినియోగించుకొనే హక్కును కల్పించాలని, అవగాహన కలిగించేముందు మైక్‌లో ప్రచారం చెయ్యాలని నమూన ఓటువేసిన ప్రతిఒక్కరి సంతకాన్ని సేకరించాలని నమూన ఓటింగ్ చిత్రికరించి పోలింగు పూర్తి అయిన రోజు సాయంత్రం ఆర్డివో కార్యాలయంలో అందచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతిసమావేశానికి అధికారులు సిబ్బంది తప్పక హాజరుకావాలని హాజరుకానివారిపై చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ శిక్షణలో కార్యాలయంలో మాక్ పోలింగ్ నిర్వహించి అధికారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామర్లకోట, పెద్దాపురం తహశీల్దార్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి. నరశింహరావు, కె. గోపాలకృష్ణ, సామర్లకోట ఎంనిడివొ కె. స్వప్న, పట్టణ టిడిపి అధ్యక్షుడుర రంధి సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణరావు, డి.టి. శ్రీనివాసరావు ఆల్ఇ రవితేజ వివిధ శాఖల సిబ్బంది, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులవర్తి సేవలు అభినందనీయం

రావులపాలెం :ప్రతి ఒక్కరికి ఏదో విధంగా సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో విశ్రాంత ఉపాధ్యాయులు పులవర్తి గోపాల కృష్ణ మూర్తి ముందుకు వెళుతున్నారని ఆయన సేవలు మరువరానివని సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావు అన్నారు. బుధవారం మండల పరిధి ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పులవర్తి గోపాలకృష్ణమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త మోటమర్రి సత్యనారాయణలు రోగులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులు ఉపయోగించుకొని మందులు పొందాలని, తమ సంస్థ అయిన వాసవి సేవా సంఘ్ ఆధ్వర్యంలో రావులపాలెం ఆర్యవైశ్య సంఘం సహకారంతో ప్రతి బుధవారం రోగులకు పులిహోర ప్యాకెట్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలలో మండవిల్లి వెంకటేశ్వరరావు, మన్యం పర్వత వర్ధనరావు, ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాతపధతిలోనే కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలి: సిపిఎం

అనంతగిరి : పాతపధతిలోనే కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో అనంతగిరి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎంపీటీసీ సభ్యుడు గంగరాజు మాట్లాడుతూ అనేక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసిందని ధరఖాస్తు చెయలంటే కుల ధృవీకరణ పత్రం కోసం అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్‌ఓలకు కూడా టోకెన్ ఇవ్వడం వలన్న సమస్య తలెత్తిందిని ఆయన అన్నారు. ఆర్ఐఓ పోలిక్కమ్మ అభ్యర్థులతో దూరుచూగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్రయ్య కోనేపు రాము తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని ఓడించండి




విశాఖపట్నం: నక్కజిత్తుల మోడీని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని, ఇక కేంద్ర రాష్ట్రాలలో అన్నిట్లో కాంగ్రెస్ గెలవడం తథ్యమని, ప్రజలందరూ తమ పార్టీకి సహకరించి ఓట్ల ద్వారా తమన ఆశీర్వదించాలని పిసిసి రాష్ట్ర లీగల్ కన్వీనర్ రామశర్మ అన్నారు. గురువారం ఉదయం జగదాంబ జంక్షన్ సమీపంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ సూచనల మేరకు తామందరూ నడుచుకుంటున్నామని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. నరేంద్రమోడి కల్లబొల్లి మాటలకు ప్రజలు మోసపోరని ఆయన అన్నారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని ఆయన అన్నారు. ప్రజల్లో ఎటువంటి బలం లేని పార్టీలే తమతో పొత్తు కుదుర్చుకోవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బేహారా భాస్కరరావు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## యలమంచిలి కొత్త మున్సిపల్ కమీషనర్ సింహాచలం



యలమంచిలి: యలమంచిలి కమిషనర్ బాకూరి ప్రసాద్‌రాజు స్థానంలో పందూరి సింహాచలం కొత్త కమిషనర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2019 సాధారణ ఎన్నికల బదిలీల నేపధ్యంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ ప్రసాద్‌రాజు తుని మున్సిపాలిటికి బదిలీ కాగా ఆ స్థానంలో విశాఖ జీవిఎంసిలో డిప్యూటీ కమిషనర్‌గా సేవలందించిన సింహాచలం బదిలీపై వచ్చారు.

## యలమంచిలి కొత్త తహాశీల్ధార్‌గా సూర్యలక్ష్మీ



యలమంచిలి: యలమంచిలి తహాశీల్ధార్ అప్పలరాజు స్థానంలో జి. సూర్యలక్ష్మి కొత్త తహాశీల్దార్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2019 సాధారణ ఎన్నికల బదిలీల నేపధ్యంలో ఇక్కడ పనిచేసిన తహాశీల్దార్ అప్పలరాజు శ్రీకాకుళం జిల్లా, జి. సిగడాంకి బదిలీ కాగా ఆ స్థానంలో విజయనగరం జిల్లా, పూసపాటిరేగలో తహాశీల్దార్‌గా సేవలందించిన జి. సూర్యలక్ష్మి బదిలీపై వచ్చారు.

## ఈబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా చైతన్యరాజు



అమలాపురం : చైతన్య విద్యాసంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కనుమూరి వీర వెంకట సత్యనారాయణ రాజు (చైతన్యరాజు)కు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి సంస్థ (ఏపీ స్టేట్ ఎకనమికల్లీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్) కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. చైతన్యరాజు గతంలో ఎమ్మెల్సీగా ఉన్నారు. చైతన్యరాజు కుమారుడు, కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతుండగా, ఇప్పుడు జరగబోతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మళ్లీ అవకాశం ఇవ్వడానికి నిర్ణయం తీసుకోరనున్నట్లు సమాచారం. చైతన్యరాజుకు కొత్తగా ఏర్పాటు చేసిన కీలక కార్పొరేషన్‌కి ఛైర్మన్ పదవి ఇచ్చారు. గతలో ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా, శాసనమండలి విప్‌గా, మండలిలో మానవవనరుల విభాగం స్టాండింగ్‌కమిటీ ఛైర్మన్‌గా పదవులు నిర్వహించారు. కీలకమైన కార్పొరేషన్‌కి తొలి ఛైర్మన్ పదవి ఇవ్వడంపట్ల ఆయన సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రులు, పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఎమ్‌పిడిఓగా గంగాధరరావు



రావులపాలెం : రావులపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్.ఎమ్. గంగాధరరావు బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ రావులపాలెం ఎమ్‌పిడిఓగా బదిలీ అయినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎమ్‌పిడిఓగా పనిచేసిన పి. జగదాంబ గుంటూరుజిల్లాకు బదిలీపై వెళ్ళారు.

## లెఫ్టినెంట్ గవర్నర్‌ను రికాల్ చేయాలని ధర్నా



యానాం: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీని కేంద్ర ప్రభుత్వం రికాల్ చేయాలంటూ పుదుచ్చేరి మంత్రివర్గ సభ్యులు నిరవధిక దీక్షకు దిగారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ బంగ్లా రాజ్‌నివాస్ ఎదుట పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి , మంత్రి వర్గ సభ్యులు, చేపట్టిన నిరవధిక దీక్ష రెండవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గవర్నర్ బంగ్లా చుట్టూ పోలీస్ బలగాలను మోహరించారు. గవర్నర్‌కి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు బందోబస్తు మధ్య లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. దీక్షను ఉద్దేశించి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు మాట్లాడుతూ పుదుచ్చేరిలోని ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలుచేయడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫైల్‌ను సంతకాల నిమిత్తం దగ్గర ఉంచుకొని కాలయాపన చేస్తుందన్నారు. సామాన్య ప్రజలకు ఇచ్చే ఉచితబియ్యం, పింఛన్లు, కార్పొరేషన్‌కు ఇచ్చే నిధులను నిలుపుదల చేయడం ప్రభుత్వానికి తెలియకుండా సొంత నిర్ణయాలు తీసుకొని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కిరణ్‌బేడీని రికాల్ చేసే వరకు ఈ నిరవధిక దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ దీక్షలో మంత్రులు నమ్మశివాయం, షాజహన్, వి కందసామి, కమల్‌కన్నన్, నాలుగు జిల్లాలకుచెందిన కాంగ్రెస్ పార్టీనాయకులు, డిఎంకె పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



దక్షిణ నియోజకవర్గం 29 వార్డులో ప్రచార కమిటీ అధ్యక్షులు జి.నరసింగరావు, వార్డు అధ్యక్షులు తోట పద్మావతి సమక్షంలో ...రావాలి జగన్ కావాలి జగన్.... నవరత్నాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ని గెలిపించుకుందాం అంటూ ప్రజలకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 29 వార్డు ప్రచార కమిటీ అధ్యక్షులు ఎల్లారావు , పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి లండ రమణ, సేవాదళ్ అధ్యక్షులు సత్తిరాజు, వి.అప్పారావు, గోవిందు, నీలకంఠం , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అర్జునరావుకు అంతిమ వీడ్కోలు



కింతలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన ఆకాంక్షిస్తూ ఢిల్లీలో ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ కూన రవికుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్.డి.ఓ.) సమక్షంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాజకీయ పార్టీల నాయకులు,యువకులు, కింతలి గ్రామ మరియు పరిసర గ్రామ ప్రజలు అంతిమ వీడ్కోలుకు హాజరై అర్జునరావు అమర్ రహే.... అర్జునరావు అమర్ రహే... అర్జునరావు అమర్ రహే.... అంటూ నినాదాల నడుమ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఆర్.డి.ఓ చేతులు మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా 20లక్షల రూపాయల చెక్కును అర్జునరావు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఎన్నడూ కలలో కూడా మరువదు ఈ కింతలి నిన్ను, నీ సేవలను. అర్జునరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

## నవరత్నాలకు విశేష స్పందన

కాట్రేనికొన : మండలంలోగ్రామీణ ప్రాంతాలకు వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలకు విశేష స్పందన లభించిందని కాట్రేనికొన మాజీ ఎంపిపి వామానమూర్తి అన్నారు. కాట్రేనికోన మండల బి.సి.సెల్ అధ్యక్షుడు బొక్కా రమణ అధ్యక్షతన బి.సి.సెల్ సమావేశం గెద్దనపల్లి బివిఆర్ గార్డెన్స్ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి వామానమూర్తి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో ఎన్ని రకాల పథకాలు అమలు చేసిన ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని ఆయన విమర్శించారు ముమ్మిడివరం నియోజకవర్గ వైస్సార్ సీపీ నాయకురాలు గుత్తుల పద్మ మాట్లాడుతూ మహిళలకు రకరకాల పథకాల పేరుతో ప్రలోభాలకు గురి చేసిన బూడిదలో పోసిన పన్నీరలా ఉంటాదాని పద్మ ఆక్షేపించారు ఏలూరు జరగనున్న బిసి గర్జన సభకు పతి గ్రామం నుండి అధిక సంఖ్యలోకార్యకర్తలు నాయకులు అభిమానులు తరలి వెళ్లాలని బిసి సెల్ నాయకులు మట్టపర్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నల్లా.నర శింహమూర్తి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాశి.హనుమంతరావు ఎంపీటీసీ మందపాటి.మహాలక్ష్మి నాయకులు అక్కల. శివరామకృష్ణ, యేడిద.సుబ్బారావు, సంసాని నాగేశ్వరరావు, పాలెపు ధర్మరావు, ఓలేటి సతీష్ నేలా కిషోర్ వనచర్ల సత్యంశెట్టి నాతి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో బైఠాయించిన బాధితురాలు



అన్నవరం: తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన దడాల వసంత అనే యువతి, మిరియాల రాజేష్ అనే యువకుడు పెళ్లిచేసుకొంటానని నమ్మబలికి ఇపుడు తనకు 8వ నెల గర్భవతి అని తెలిపిన తర్వాత ముఖం చాటేసినట్లు, వారిరువురు కలిసి 7 సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని యువతి బంధువులు తెలిపారు. గ్రామంలో కొంతమంది పెద్దలు స్థానిక పోలీసుల వద్దకు వెళ్లినా తమ ఆడపడుచుకు న్యాయం జరగలేదని న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఈమెకు వివిధ సంఘనాయకులు మద్దతు తెలిపారు. ఇదిలావుండగా క్రొత్తగా ఈ స్టేషన్‌కు వచ్చిన తనకు కేసు వివరాలు పూర్తిగా తెలియవని, అంతర్వేది కళ్యాణానికి బందోబస్తుకు వెళుతున్నందున వచ్చిన తరువాత చర్యలు కేసుకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మురళీమోహన్ తెలిపారు. దీనికి సంబంధించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసు వర్గాలు తెలుపుచున్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే న్యాయవాది గుమస్తాల దీక్షలు

నర్సీపట్నం: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం న్యాయవాది గుమస్తాలు నర్సీపట్నం కోర్టు సముదాయం వద్ద దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గుమస్తాల సంఘం సెక్రటరీ కె.నూకరాజు మాట్లాడుతూ న్యాయవాది గుమస్తాలకు ఇచ్చే డెత్ బెనిఫిట్స్ రూ.2లక్షలు నుండి రూ.4లక్షలు చేయాలన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ కింద న్యాయవాదులకు జారీ చేసిన జిఒఎంఎస్ 4 జనవరి 22న సవరించి న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలుగా సవరించాలన్నారు. హెల్త్ కార్డులు, డెత్‌బెనిఫిట్స్ నుండి వయస్సుపైబడిన వృద్దులకు సగం నగదు ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు, గ్రూపుహౌస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

### లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ పార్టీతో పొత్తు...

లక్నో : కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యూపీ తూర్పు విభాగం పార్టీ ఇన్‌చార్జి ప్రియాంకగాంధీ సంచలన ప్రకటన చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ పార్టీ మద్ధతుతో కాంగ్రెస్ పోటీ చేస్తుందని ప్రియాంకాగాంధీ స్పష్టంగా ప్రకటించారు. కేశ్వవ్ దేవ్ మౌర్యా నేతృత్వంలోని ఓబీసీ మహాన్ దళ్ పార్టీ మద్ధతుతో తాము బరిలోకి దిగుతామని ప్రియాంక వెల్లడించారు. నేను మౌర్యాజీకి స్వాగతం పలుకుతున్నాను.

### రావాలి జగన్ కావాలి జగన్

## జగన్ సీఎం కావడం ఖాయం

**వైసిపి సమన్వయకర్త యు వి రమణ మూర్తి రాజు**



అచ్యుతాపురం : 2019 లో జగన్ సీఎం కావడం ఖాయమని యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త యు వి రమణ మూర్తి రాజు(కన్నబాబు )అన్నారు .గురువారం మండలంలో ఉద్దపాలెం ,తాళ్లదిబ్బ ,కొండకర్ల గ్రామాలలో కన్నబాబురాజు వైసిపి నాయకులు , మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మతో కలిసి రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి నవరత్న పథకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా యువజన అద్యక్షులు లాలం రాంబాబు ,వైసిపి నాయకులు నర్మాల కుమార్ ,ద్వారపురెడ్డి బాబ్జి ,పిన్నం రాజు వాసు ,గండిబోయిన వెంకట్ అదిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు .

## 17న ది వండర్ కిడ్స్ ఎక్స్‌పో-2019



విశాఖపట్నం: నగరానికి చెందిన బాల మేథావులతో వీఎంఆర్‌డీఏ(వుడా) బాలల ప్రాంగణంలో ఈ నెల 17 న విద్యారంగంలో అరుదైన ప్రపంచ రికార్డులు నెలకొల్పడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని 'స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్' వ్యవస్థాపక డైరెక్టర్ మళ్ల రాము నాయుడు వెల్లడించారు. వీఐపీ రోడ్డు లోని పాఠశాల ప్రాంగణంలో గురువారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలల్లో నిబిడీకృతమైన అద్భుతమైన గ్రాహక శక్తిని ఎలాంటి వత్తిడీ లేకుండా వెలికితీసి ముక్కుపచ్చలారని వయస్సులో చిన్నారుల మెదడు ఎంత చురుగ్గా పనిచేస్తుందో ప్రయోగాత్మకంగా రుజువు చేయడం ద్వారా యావత్తు ప్రపంచం ముక్కున వేలేసుకులే చక్కటి సందేశం ఇవ్వడమే కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. కిండర్‌గార్డెన్ విద్యార్ధులకు 'నో బుక్స్, నో హోం వర్క్' అనే నినాదంతో 18 సంవత్సరాల క్రితం విప్లవాత్మక మార్పుల్ని ప్రవేశపెట్టిన తమ విద్యా సంస్థ ఇప్పటికీ అదే సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తూ భారతీయ విద్యా వవస్థలో మునుపెన్నడూ లేని అద్భుతాలను తన ఖాతాలో జమ చేసుకోవడం ముదావహమన్నారు. 17వ తేదీన 'వండర్ ఎక్స్‌పో-2019' పేరుతో నిర్వహించే కార్యక్రమంలో నర్సరీ (రెండేళ్లు ఆ పైన) పిల్లలు 500 జీకే ప్రశ్నలకు సమాధానం చెప్పడం, ఎల్‌కేజీ పిల్లలు ప్రపంచ పటంలో అన్ని దేశాల్ని, రాజధానుల్ని ఠకీమని చెప్పడమేకాకుండా కొందరైతే మ్యాప్‌లో వాటిని గుర్తిస్తారన్నారు. కేవలం రెండు గంటల యాభై నిముషాల నిడివిలో అక్షరాలు రాయడం నేర్చుకుంటారు, లోగడ మూడు గంటల్లో నేర్పి లిమ్కా బుక్ రికార్డుల్లోకెక్కిన ఘనత తమ పాఠశాలకు ఉందని రామునాయుడు పేర్కొన్నారు. ఒకటో తరగతి పిల్లలు నాలుగు, ఐదు తరగతుల గణితంలోచి దేన్నైనా చక చకా చేసేస్తారు, రెండో తరగతి పిల్లలు ఆరు గంటల్లో హిందీ అక్షరాలు, మూడో తరగతి పిల్లలు ఆరు గంటల్లో తెలుగు అక్షరాలు రాయడం నేర్చుకుంటారని ఆయన చెప్పారు. ఐదు, ఆరు తరగతుల బాలలు పాఠ్యపుస్తకాల్లో లేని ఏ అంశాన్నయినా అప్పటికప్పుడు ఇచ్చి, టీచర్‌కు అరగంట సమయం బ్రౌజింగ్ చేసి, వివరించిన తర్వాత పరీక్ష పెడితే ఊహించనంత అద్భుతంగా వ్యాసం రాస్తారన్నారు. జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, డైమండ్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇన్‌క్రెడిబుల్ బుక్ బఫ్ రికార్డ్స్, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరమ్, జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ తదితర 17 ప్రపంచ రికార్డు పుస్తకాల ప్రతినిధులు అక్కడికక్కడే యోగ్యతా పత్రాలందజేసి తమ రికార్డులు ధృవీకరిస్తారని రామునాయుడు చెప్పారు.

పాఠశాల ప్రిన్స్‌పాల్ వాణిశ్రీ మాట్లాడుతూ అరుదైన ఈ విద్యా సంబంధిత వినూత్న కార్యక్రమాలను ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఆంధ్రప్రవేశ్ రాష్ట్ర విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. గౌరవ అతిథులుగా గౌరవ అతిథులుగా చత్తీస్‌ఘడ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త , ప్రభుత్వ సలహాదారు జవహర్ సూరిశెట్టి, జిల్లా విద్యాశాఖాధికారి బి. లింగేశ్వర రెడ్డి, ఆంధ్రప్రవేశ్ పాఠశాల యాజమాన్యాల సంఘం అధ్యక్షులు ఎ. కృష్ణారెడ్డి, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ ఎడ్వొకసీ ఉపాధ్యక్షులు ఎస్. మధుసూధన్ హాజరుకానున్నట్టు చెప్పారు. అలాగే సాయంత్రం ఆరున్నర గంటలకు జరిగే ముగింపు ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఉప కులపతి ఆచార్య జి. నాగేశ్వర రావు, గౌరవ అతిథులుగా ఆదాయపన్నుల శాఖ ప్రిన్స్‌పల్ కమిషనర్ డాక్టర్ డీకే శ్రీనివాస్, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ జనరల్ మేనేజర్ యల్వేందర్ యాదవ్, ఏయూ దూర విద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య బి. మధు, విద్యావేత్త, సాహితీవేత్త ఆచార్య కోలవెన్ను మలయవాసిని హాజరవుతారన్నారు. ఆసక్తి ఉన్నవారందరూ అద్భుతమైన ఈ కార్యక్రమాన్ని ఉచితంగా తిలకించడానికి అవకాశం కల్పించినట్టు వాణిశ్రీ పేర్కొన్నారు.

## తన చిన్నప్పుడు స్కూల్ వద్ద ఐస్ గోలా అమ్మిన తాతను కలిసిన కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు తాను స్కూల్లో చదువుకునే సమయంలో ఐస్ గోలాలు అమ్మిన తాతకు ప్రభుత్వం తరపున సాయమందించేందుకు ముందుకు వచ్చారు. చిన్నప్పుడు గ్రామర్ స్కూల్లో చదివిన సమయంలో తనకు ఐస్ గోలా అమ్మిన తాత సయ్యద్ అలీని కేటీఆర్ కలిశారు. వ ృద్దాప్యంతో పని చేయలేని స్థితిలో ఉన్న అతనిని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఉండేందుకు ఇల్లు, వ ృద్దాప్య పింఛన్ ఇప్పిస్తానని చెప్పారు. ఐస్ గోలా వ్యక్తిని క్యాంప్ కార్యాలయంలో కలిసిన కేటీఆర్ రెండు వారాల క్రితం మహబూబ్ అలీ అనే యువకుడు కేటీఆర్‌కు ఒక ట్వీట్ చేశాడు. "కేటీఆర్ సాబ్, మీరు స్కూల్లో ఉన్నప్పుడు మీకు ఐస్ గోలా అమ్మిన వ్యక్తి (చావూష్) మిమ్మల్ని కలవాలనుకుంటున్నాడు" అని. వెంటనే స్పందించిన కేటీఆర్ "తప్పకుండా కలుస్తాను. చావూష్ గురించి ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి" అని బదులిచ్చారు. ఎప్పుడో ముప్పై ఏళ్ల క్రితం ఆబిడ్స్‌లో సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్లో తను చదువుకునే సమయంలో స్కూల్ ముందు ఐస్ గోలా అమ్ముకునే సయ్యద్ అలీని ఈ రోజు (గురువారం) కేటీఆర్ బేగంపేట క్యాంపు కార్యాలయంలో కలిశాడు. ఆలింగనం, కుశల ప్రశ్నలు సయ్యద్ అలీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. కుశల ప్రశ్నలు అడిగారు. 'ఇంకా ఐస్ గోలా అమ్ముతున్నావా, కుటుంబం పరిస్థితి ఎలా ఉంది, పిల్లలు ఏం చేస్తున్నారు, ఆరోగ్యం ఎలా ఉంది' అనిప్రశ్నలు అడిగారు. తనకు ఆరోగ్యం అంతగా సహకరించడం లేదని, గత సంవత్సరమే ఓపెన్ హార్ట్ సర్జరీ అయిందని, అయినా పొట్ట గడవడం కోసం ఇంకా ఆబిడ్స్ గ్రామర్ స్కూల్ వద్ద ఐస్ గోలాలు అమ్ముతున్నానని సయ్యద్ అలీ బదులిచ్చాడు. సయ్యద్ అలీకి ఉండడానికి ఇల్లు కూడా లేదని మాటల్లో తెలుసుకున్న కేటీఆర్ వెంటనే స్పందించి మీకు వెంటనే ఒక ఇల్లు మంజూరు చేపిస్తానని మాట ఇచ్చారు. సాయం చేస్తానని హామీ అలాగే నెలవారీ వ ృద్దాప్య పెన్షన్ మంజూరు చేపిస్తానని, అతని కొడుకులకు కూడా సరైన ఉపాధి చూపిస్తానని కేటీఆర్ మాట ఇచ్చారు. సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడారు. కేటీఆర్ గురించి చాలా విన్నానని, కానీ నిజంగా ఇలా కలుస్తానని తానెప్పుడూ అనుకోలేదని ఈ సందర్భంగా సయ్యద్ అలీ అన్నారు. తన బాధలు విన్న వెంటనే స్పందించి ఆదుకోవడానికి ముందుకు వచ్చిన కేటీఆర్ కు సయ్యద్ అలీ క ృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాతగా కాజల్?



తమ అభిరుచులకు అనుగుణమైన మంచి కథ దొరికితే నిర్మాతల కోసం ఎదురుచూడకుండా తామే నిర్మాణబాధ్యతల్ని చేపట్టడానికి సిద్ధపడుతున్నారు నేటితరం నాయకానాయికలు. ఇప్పటికే చాలా మంది హీరోహీరోయిన్లు నిర్మాతలుగా తమ అద ృష్టాన్ని పరీక్షించుకున్నారు. తాజాగా ఈ జాబితాలో కాజల్ అగర్వాల్ చేరనున్నట్లు తెలిసింది. కేఏ వెంచర్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించనున్న ఆమె తెలుగులో ఓ సినిమాను నిర్మించనున్నట్లు సమాచారం. అ! ఫేమ్ ప్రశాంత్‌వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మహిళా ప్రధాన కథాంశంతో దర్శకుడు సిద్ధం చేసిన పాయింట్‌లోని కొత్తదనం నచ్చడంతో కాజల్ అగర్వాల్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తూ నిర్మాణ బాధ్యతల్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. భవిష్యత్తులో తన నిర్మాణ సంస్థ ద్వారా మరిన్ని కథాబలమున్న మంచి చిత్రాల్ని నిర్మించాలనే ఆలోచనలో కాజల్ అగర్వాల్ ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో కమల్‌హాసన్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఇండియన్-2 చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నది.

# చిత్రభాను

## రెండు జన్మల కథ!



ఇదొక సోషియో ఫాంటసీ చిత్రం. శ్రీక ృష్ణదేవరాయ కాలంలోని ఓ విగ్రహం నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరమైన మలుపులతో సాగుతుంది. రెండు జన్మల నేపథ్యంలో సాగే సినిమా ఇది. సాక్షిచౌదరి పాత్రకు గత జన్మవెనకున్న రహస్యం ఏమిటి? అన్నదే ఇందులో ఆసక్తికరం అన్నారు ఇంద్ర. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రం సువర్ణసుందరి. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతుంది అని ఉపశీర్షిక. సూర్య ఎమ్.ఎస్.ఎన్ దర్శకుడు. జయప్రద, పూర్ణ, సాక్షిచౌదరి, రాజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్ టీమ్ పిక్చర్స్ పతాకంపై ఎమ్.ఎల్.లక్ష్మి నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే నెల ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర బుధవారం హైదరాబాద్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ మాది విజయవాడ. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్‌కు సమీప బంధువుని. స్వర్గీయ చాట్ల శ్రీరాములుగారి దగ్గర నటనలో మెళకువలు నేర్చుకున్నాను. రామ్‌గోపాల్‌వర్మ రూపొందించిన వంగవీటి చిత్రంలో తొలిసారి నటించారు. ఇది నా రెండవ చిత్రం. ఆ సినిమాలో నా నటన నచ్చడంతో దర్శకుడు సూర్య ఈ చిత్రంలో ప్రధాన పాత్ర ఇచ్చారు. ఇందులో సాక్షిచౌదరికి జంటగా కనిపిస్తాను. నా పాత్ర చాలా రొమాంటిక్‌గా వుంటుంది. అనుకున్నదానికన్నా సినిమా బడ్జెట్ పెరిగింది. సినిమాపై వున్న నమ్మకంలో నిర్మాత ఎక్కడా రాజీపడలేదు. సాయి కార్తీక్ నేపథ్య సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తాయి. నటుడిగా మంచి గుర్తింపును తెచ్చిపెడుతుందన్న నమ్మకముంది. ఈ సినిమా తరువాత రామసక్కని సీతలో నటిస్తున్నాను. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది అన్నారు.

## మార్షల్ సందేశం!



శ్రీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మార్షల్. అభయ్ హీరోగా పరిచయమవుతున్నారు. జైరాజసింగ్ దర్శకుడు. మేఘా చౌదరి, రష్మి సమాంగ్ కథానాయికలు. ఏవిఎల్ ప్రొడక్షన్స్ పతాకంపై అభయ్ అడక నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను చిత్ర బ ృందం విడుదల చేసింది. దర్శకుడు మాట్లాడుతూ సరికొత్త కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. అన్ని వర్గాల వారికి నచ్చే అంశాలన్నీ ఈ చిత్రంలో వున్నాయి. హీరో శ్రీకాంత్ పాత్ర సినిమాకు కీలకం. కొత్త తరహా పాత్రలో ఆయన కనిపిస్తారు. ఇదొక సైంటిఫిక్ థ్రిల్లర్. వినోదంతో పాటు మంచి సందేశం వుంటుంది. ఈ సినిమా ద్వారా అభయ్ అడక హీరోగా పరిచయమవుతున్నారు. తప్పకుండా అందరిని ఆకట్టుకుంటుందనే నమ్మకముంది అన్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అని నిర్మాత తెలిపారు.




## వైభవంగా ముగిసిన

# రాజశ్యామల మహాకుంభాభిషేక మహోత్సవము

- భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి
- శాస్త్రోక్తంగా పూజలు, పూర్ణాహుతి
- హాజరైన ప్రముఖులు, భక్తులు

విశాఖపట్నం: షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి సమక్షంలో ఉత్తరపీఠాధిపతి శ్రీ బాలస్వామి అధ్వర్యంలో నిర్వహించిన మహాకుంభాబిషేక మహోత్సవములు వైభవంగా ముగిశాయి. ఉదయం గోపూజతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు గురువందనం, సౌభాగ్యసూక్త పారాయణ, యజ్ఞశాలలో ప్రాతకాల అర్చనతో పాటుగా నేత్రోన్మీలన, ధేను దర్పణ దర్శనం, పూర్ణాహుతి, మహాకుంభాబిషేకం, అవభృధము జరిగాయి. మధ్యాహ్నము చతుర్వేద హవనం, పరివార దేవతా యాగశాలల యందు పూర్ణాహుతి కుంభాబిషేకము శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. శ్రీచరణులు చేతుల మీదుగా పండిత సత్కారం, శారద పీఠం ఆస్థాన శిల్పి గణపతి స్థపతి కుమారుడు జయేంద్ర స్థపతికి స్వర్ణకంకణం, శారద పీఠం ధర్మాధికారి జి. కామేశ్వర శర్మకు స్వర్ణ అంగుళీకం, ఆభరణ శిల్పి గణేష్‌కు అంగుళీకం ప్రదానం చేసారు. ఈ సందర్భంగా స్వామి వారు అనుగ్రహ భాషణం చేస్తూ భారతదేశంలో ఎక్కడా లేని రాజశ్యామల స్వరూప శ్రీ శారదాంబ అమ్మవారి ఆలయం విశాఖ శ్రీ శారద పీఠంలో ఉందని అన్నారు.



భక్తులకు సర్వాలంకారభూషితయై దర్శనమిస్తున్న శ్రీ రాజశ్యామల స్వరూప శ్రీ శారదాంబ అమ్మవారు

ఇటువంటి మహోన్నత ఆలయాన్ని పునర్నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తరతరాలుగా వేలాది సంవత్సరాలు భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలనే సంకల్పంతో ఉపానాది స్థూపి పర్యంతం (పునాధి నుంచి శిఖరం వరకు శిల) ఆలయం నిర్మాణం జరిగిందని అన్నారు. మహిమ గల రాజశ్యామల స్వరూప శ్రీ శారదాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయడం ఆనందదాయకమన్నారు. భక్తులకు తరతరాలుగా అమ్మవారి కృప ఉండాలని తన ఆకాంక్ష అని అన్నారు. పీఠం ఉత్తరాధికారి కిరణ్ కుమార్ శర్మ (బాలస్వామి) కి దేశంలోని శారద పీఠం అన్ని శాఖల బాధ్యతలను జూన్ 17వ తేదీన అమరావతిలో జరిగే కార్యక్రమంలో అప్పగించనున్నామని తెలిపారు. ప్రధాని మోదీ దూతగా ఎంపీ జీవీఎల్ నర్సింహారావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తరుపున మిషన్ భగీరథ చైర్మన్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి , ఏపీ ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రతినిధిగా జీవీడీ కృష్ణమూర్తి, ఎంపీ కేప్టెన్ లక్ష్మీకాంతరావు, విరంచి ఫ్యాషన్స్ అధినేత మర్రిరెడ్డి రామకృష్ణారెడ్డి దంపతులు, వైఎస్సార్ సీపీ జిల్లా మాజీ అద్యక్షుడు చొక్కాకుల వెంకటరావు దంపతులు, నగర వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్తలు శ్రీనివాస్ వంశీకృష్ణ, కెకె రాజు, డాక్టర్ పి.వి. రమణమూర్తి, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, జనసేన విశాఖ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బొగ్గు శ్రీను, దేశం నలు మూలల నుంచి ప్రముఖులు, వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని స్వామి వారి దివ్యాశీస్సులు స్వీకరించారు.

ట్రస్టీలు డి. నరసింహా రెడ్డి, ఎన్. సుబ్బరావు, ఎల్. శరత్ బాబు, రొబ్బి శ్రీనివాస్ (నివాస్) చాగంటి ప్రకాశరావు, కే. తిరపతి రెడ్డి, మిర్యాల రాఘవ రావు, శ్రీ శారదాపీఠం తూర్పు గోదావరి కన్వీనర్ చాగంటి సూరిబాబు తదితరులు పర్యవేక్షించారు.







### దేశంలో రైతులు సుఖసంతోషాలతో ఉండాలి

రాజశ్యామల స్వరూప శ్రీ శారదాంబ అమ్మవారి కరుణా కటాక్షాలతో దేశంలోని రైతులు, ప్రజలు అనునిత్యం సుఖసంతోషాలతో వెలసిల్లుతూ ఉండాలని మహాస్వామి అనుగ్రహ భాషణం చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు జీవన విధానాన్ని మార్చుకుని ఆధ్యాత్మికత అలవర్చుకున్ననాడు భేదభావాలు లేకుండా ఉంటారని ప్రజలంతా ఒక్కటేననే భావన కలిగి ఉండాలని సూచించారు. మహాకుంభాభిషేక, పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను శ్రీచరణులు తమ ఆశీస్సులు అందించారు. మహిమ గల రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్న భక్తుల జన్మధన్యమైనట్లు శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ప్రసంగించారు.



## డేటాతో సరికొత్త పారిశ్రామిక విప్లవం

విశాఖపట్నం : అదానీ డేటా సెంటర్ పార్క్ ఏర్పాటుతో దేశానికే డేటా హబ్‌గా ఏపీ మారబోతోందని ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గురువారం విశాఖపట్నంలోని కాపులుప్పాడలో అదానీ డేటా సెంటర్ పార్క్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ అదాని గ్రూప్‌తో జనవరి 9న ఎంఓయూ కుదుర్చుకోగా.. 26 రోజుల్లో శంకుస్థాపన చేయాలని ముఖ్యమంత్రి టార్గెట్ పెట్టారని లోకేశ్ వివరించారు. అయితే సీఎంగారి స్పీడును అందుకోలేకపోయామని ..36 రోజుల్లో చేయగలిగామన్నారు,

**దేశానికే డేటా హబ్ గా మారనున్న ఏపీ**

మంత్రి లోకేష్ క ృషితో వచ్చిన అదాని డేటా సెంటర్ పార్క్ ఏర్పాటుతో దేశానికే ఆంధ్రప్రదేశ్ డేటా హబ్‌గా మారనుంది. ఇరవై ఏళ్లలో లక్ష ఉద్యోగాలు కల్పించే ఈ సెంటర్ కోసం అదానీ గ్రూప్ 70 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టనుంది. 28 వేల మందికి ప్రత్యక్షంగా, 85 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు రానున్నాయి.

విశాఖపట్నంలోని 500 ఎకరాల్లో మూడు ప్రాంతాల్లో 1 గిగా వాట్ డేటా సెంటర్ అదాని గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి పర్యావరణహిత డేటా సెంటర్ పార్క్. ఇందులో భాగంగా 5 గిగా వాట్స్ సోలార్ పార్క్ ని కూడా నెలకొల్పనున్నారు. ఈ డేటా సెంటర్ ని ఇంటర్నెట్ కేబుల్ లాండింగ్ స్టేషన్ తో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించే కీలక కేంద్రంగా ఏపీ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, హార్డ్ వేర్ సప్లయర్స్,సాఫ్ట్ వేర్ ,స్టార్ట్ అప్, టెలికాం కంపెనీలు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com